


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 | సంచిక : 166 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | సోమవారం 17 ఫిబ్రవరి 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

# అలాంటి అధికారులు ఇప్పుడు కనిపించడంలేదు

- హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమం
- లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అప్పట్లో అధికారులు నేతలకు దిశానిర్దేశం చేసేవారని వెల్లడి
- తప్పులు చేద్దాం అని చెప్పేవాళ్లే ఎక్కువయ్యారని చమత్కారం




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం.గోపాలకృష్ణ రాసిన లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ గా, మండలి సభ్యుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఇప్పుడు సీఎంగా అనేకమంది అధికారులను చూస్తూ వస్తున్నానని తెలిపారు. అప్పట్లో అధికారులు ప్రజల మధ్యనే గడిపేవారని అన్నారు. ప్రజాసేవ దిశగా నాయకులకు ఆ అధికారులు దిశానిర్దేశం చేసేవారని వివరించారు. ప్రజలను ఆనందింపజేసేందుకు నేతలు అనేక హామీలు ఇస్తుంటారని, కానీ ఆ హామీల సాధ్యాసాధ్యాలు, లోటుపాట్లను వివరించి నేతలను సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ ఇప్పుడు అలాంటి అధికారులు కనిపించడంలేదని విచారం వ్యక్తం చేశారు. తప్పు చేయొద్దు అని చెప్పేవాళ్లకంటే... మూడు తప్పులు చేద్దాం అని చెప్పేవారే ఎక్కువగా ఉన్నారని సరదాగా వ్యాఖ్యానించారు. కొత్త అధికారులు సీనియర్లను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. అధికారులు ఏసీ గదుల్లో ఉంటే పాలన ముందుకు వెళ్లదని, అధికారులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని హితవు పలికారు.

## మేడ్చల్‌లో పట్టపగలే దారుణహత్య




- మేడ్చల్ హత్య: తాగొచ్చి లొల్లి చేస్తుండని.. అన్నను పట్టపగలు నడిరోడ్డుపై చంపేసిన తమ్ముళ్లు
- ఉలిక్కిపడ్డ హైదరాబాద్.. మేడ్చల్‌లో 'రక్త చరిత్ర' మర్డర్..
- అందరూ చూస్తుండగా యువకుడిని కత్తులతో పొడిచి చంపిన వైనం
- సొంత తమ్ముడే హత్యకు పాల్పడినట్టు గుర్తింపు
- కన్నీరుమున్నీరుగా రోదిస్తున్న కుటుంబ సభ్యులు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ మేడ్చల్ లో పట్టపగలే నడిరోడ్డుపై కత్తులతో ఒక వ్యక్తిని చంపిన ఘటన సంచలనం సృష్టించింది. ఉమేష్ అనే వ్యక్తిని సినిమాను తలపించేలా కత్తులతో పొడిచి చంపీ.. రోడ్డుపై నుండి నడుచుకుంటూ వెళ్లిన ఇద్దరు వ్యక్తుల గురించి తెలిసింది. సొంత అన్నను వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో.. హరీష్‌రావు పీఏ అరెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్..మాజీ మంత్రి హరీష్ రావు పీఏను అరెస్ట్ చేశారు పోలీసులు. చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాప్ చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడిన ఆరోపణలతో హరీష్ రావు పీఏ వంశీకృష్ణతో పాటు సంతోష్ కుమార్, పరశురాములును అదుపులోకి తీసుకున్నారు. చక్రధర్ గౌడ్ కు బెదిరింపు కాల్స్, మేసేజ్ లు చేస్తూ డబ్బులు వసూలు చేశారని ముగ్గురు నిందితులపై అరోపణలు ఉన్నాయన్నారు. వివరాలు 2లో..

## దేశంలో ఏ సీఎం కూడా వారానికోసారి ఢిల్లీ వెళ్లరు



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలో ఏ సీఎం కూడా వారానికోసారి ఢిల్లీ వెళ్లినట్టు చరిత్రలో లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి హస్తినలో అటెండెన్స్ వేసుకుంటున్నారని ఆరోపించారు. రాహుల్ డైరెక్షన్ లోనే రేవంత్ ప్రధానిపై విమర్శలు చేస్తున్నారన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్‌లో మాట్లాడిన కిషన్ రెడ్డి.. బీఆర్ఎస్ ను గద్దె దించేందుకు ప్రజలకు పదేండ్లు పట్టింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై 12 నెలల్లోనే వ్యతిరేకత స్టార్ట్ అయ్యిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో 6 గ్యారెంటీలు వివరాలు 2లో..

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిసిన నటుడు రాజేంద్ర ప్రసాద్

- మంగళగిరి వచ్చిన రాజేంద్రప్రసాద్
- పవన్ తో మర్యాదపూర్వక భేటీ
- ముచ్చటించుకున్న పవన్, రాజేంద్ర ప్రసాద్



**పెన్ పవర్ డెస్క్:**టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ నేడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. ఈ ఉదయం మంగళగిరిలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన రాజేంద్ర ప్రసాద్... పవన్ కల్యాణ్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. :ఈ సందర్భంగా పవన్ కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఇరువురు కాసేపు ముచ్చటించుకున్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ సమావేశానికి సంబంధించిన ఫొటోలను కూడా పంచుకుంది. రాజేంద్ర ప్రసాద్ చమత్కారాలకు పవన్ నవ్వుతుండడం ఓ ఫొటోలో చూడొచ్చు.

## రాహుల్ ది బ్రాహ్మణ కుటుంబం... సందేహాలుంటే బండి సంజయ్ తెలుసుకోవాలి

- ప్రధాని మోదీ కులంపై రేవంత్ వ్యాఖ్యలు
- రాహుల్ ను టార్గెట్ చేసిన బీజేపీ నేతలు
- ఈ క్రమంలో స్పందించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి
- తండ్రి కులమే పిల్లలకు వర్తిస్తుందని బీజేపీ నేతలకు తెలియదా అంటూ కౌంటర్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం... దాంతో బీజేపీ నేతలు రాహుల్ గాంధీని టార్గెట్ చేయడం తెలిసిందే. ఈ క్రమంలో, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీది బ్రాహ్మణ కుటుంబం అని వెల్లడించారు. దీనిపై ఏవైనా సందేహాలుంటే బండి సంజయ్ తెలుసుకోవాలని హితవు పలికారు. రాజకీయాల కోసం రాహుల్ గాంధీ కుటుంబం ఏనాడూ వివరాలు 2లో..

## కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పాలనను 9 నెలలకే అసహ్యించుకుంటున్నారు

- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరన్న ఈటల
- కేసీఆర్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని విమర్శలు
- కేంద్ర నిధులతోనే బీఆర్ఎస్ పనులు చేపట్టిందని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:**బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ రెడ్డి పాలనను 9 నెలలకే అసహ్యించుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజల నమ్మరని అన్నారు. కేసీఆర్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి పనులు చేపట్టిందని ఈటల స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంలో 70కి పైగా మంత్రులు ఉంటే, అందులో 30కి పైగా బీసీ మంత్రులు ఉన్నారని వివరించారు. వివరాలు 2లో..

## పోంజీ స్కామ్ కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు



- పెట్టుబడుల పేరిట 6,979 మంది నుంచి రూ.1,700 కోట్లు వసూలు
- ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సంస్థ కుంభకోణం
- గత నెల 15న బోర్డు తిప్పేసిన సంస్థ

వివరాలు 2లో..

## నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ సర్కారులో చలనం లేదు

- ఏపీ రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోతోందన్న కేటీఆర్
- మూడు నెలలుగా తరలించుకుపోతోందని ఆరోపణ
- కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణకు దక్కాల్సిన నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ రెడ్డి సర్కారులో చలనం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా రోజుకు 10 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ తరలించుకుపోతోందని ఆరోపించారు. వివరాలు 2లో..



## బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. వెలవెలబోతున్న చికెన్ సెంటర్లు

- వారం రోజులుగా ఇదే పరిస్థితి అంటూ వ్యాపారుల ఆవేదన
- అమ్మకాలు పడిపోయినా రేటు మాత్రం తగ్గని వైనం
- మటన్, చేపలకు పెరిగిన డిమాండ్




**హైదరాబాద్ పెన్ పవర్:**బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ తో తెలంగాణలో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. ఆదివారం పూట కిటకిటలాడే చికెన్ సెంటర్లు ఈ రోజు మాత్రం వెలవెలబోతున్నాయి. అయినప్పటికీ చికెన్ ధరలు మాత్రం తగ్గకపోవడం గమనార్హం. ప్రతీ ఆదివారం బిజీబిజీగా గడిపే చికెన్ సెంటర్ వ్యాపారులు ఈ వారం ఖాళీగా కనిపిస్తున్నారు. గడిచిన వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ భయంతో జనం చికెన్ తినడానికి ధైర్యం చేయడంలేదు. వివరాలు 2లో..

## 'గ్రోక్3'ని మించింది ఈ భూమ్మీద లేదు

- ఇప్పటికే గ్రోక్ ఏఐ మోడల్ తీసుకువచ్చిన ఎక్స్ఏఐ
- మంగళవారం నుంచి గ్రోక్3 అందుబాటులోకి వస్తుందన్న మస్క్
- మరింత ఆసక్తికరంగా మారనున్న ఏఐ రేసు

**హైదరాబాద్ పెన్ పవర్:**రానున్న కాలంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)దే హవా అని టెక్ నిపుణులు చెబుతుండడం తెలిసిందే. ఇప్పటికే చాట్ జీపీటీ, గూగుల్ జెమిని, చైనా డీప్ సీక్, మెటా ఎల్ఎల్ఏఎంఏ వంటి ఏఐ మోడళ్లు రంగంలో ఉన్నాయి. టెక్ మొఘల్ ఎలాన్ మస్క్ కు చెందిన ఎక్స్ఏఐకూడా ఈ రేసులో ఉంది. ఇప్పటికే ఎక్స్ఏఐ గ్రోక్ ఏఐ మోడల్ ను తీసుకువచ్చింది. గ్రోక్ ను 'ఎక్స్' సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ పై అందుబాటులో ఉంచారు. తాజాగా, మరింత అభివృద్ధి చేసిన గ్రోక్3ని తీసుకు వస్తున్నారు. దీనిపై ఎలాన్ మస్క్ స్పందించారు. గ్రోక్3 అంతటి తెలివైన ఏఐ చాట్ బాట్ భూమ్మీద మరొకటి వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# పవన్ పట్టించుకోవడం లేదని గుస్సా అవుతున్నారా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పుడిప్పుడే పదవిలో కుదురుకుంటున్నారు. ఆయన డిప్యూటీ ముఖ్యమంత్రి బాధ్యతలను చేపట్టి ఎనిమిది నెలలు మాత్రమే అవుతుంది. గత కొన్ని నెలల నుంచి ఆయన తనకు అప్పగించిన గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల పై ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఈ శాఖను ప్రక్షాళన చేయడం మొదలు పెట్టారు. ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకూ భారీ మార్పులు చేసి, బదిలీలు చేసి కొంత మంచి అధికారులను నియమించారు. ఈ శాఖ ద్వారా ప్రజలకు మరింత, మెరుగైన సేవలు చేయాలన్న లక్ష్యంతో పవన్ కల్యాణ్ ఏరి కోరి గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖను అడిగి తీసుకున్నారు. ప్రజలకు ఏదో చేయాలన్న తపన ఆయన ప్రతి అడుగులో కనిపిస్తుంది.

**ఏరికోరి తీసుకున్న...**

గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేయాలన్న తపనతో ముందుకు వెళుతున్నారు. ఆయన మరేదీపెద్దగా పట్టించుకోవడం లేదు. కేవలం లడ్డూ వివాదంపై తలదూర్చడం మినహా మిగిలిన రాష్ట్ర రాజకీయాల్లో ఆయన పెద్దగా జోక్యం చేసుకోవడం లేదు. అలాగే నిధుల కోసం ఢిల్లీకి పరుగులు తీయడం, కేంద్ర మంత్రులను కలవడం వంటి వాటికి దూరంగా ఉన్నారు. హంగూ ఆర్భాటాలను ప్రదర్శించడం లేదు. కేవలం తన కార్యాలయం, పార్టీ ఆఫీసు అంత వరకే పవన్ కల్యాణ్ పరిమితమయ్యారు. ఆ ఒక్కటీ తప్ప మరే ఆలోచనను ఆయన చేయడం లేదు. ఆయన లక్ష్యం ఒక్కటే. తాను తీసుకున్న శాఖకు హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేయాలన్నదే.

**కాపు సామాజికవర్గంలో...**

కానీ ఇది కొంత క్యాడర్‌కు, ఆయన పార్టీ జనసేన, కూటమి పార్టీ గెలుపునకు అద్భుతమైన విజయాన్ని అందించడంలో కీలకమైన కాపు సామాజికవర్గంలో మాత్రం కొంత అసంతృప్తి కనిపిస్తుంది. అసహనమూ బయలుదేరిందంటున్నారు.ఆయన వద్దకు వెళ్లిన కొందరు మాత్రమే వ్యక్తిగతంగా ప్రయోజనం, లబ్ది పొందుతున్నా రు కానీ, కాపు సామాజికవర్గం గురించి పవన్ కల్యాణ్ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో విజయం అందించిన కాపు సామాజికవర్గానికి ఏదో ఒక ప్రయోజనం చేకూరుస్తారని పవన్ కల్యాణ్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు కాపులు. ముఖ్యమంత్రి కాకపోయినా ఉప ముఖ్యమంత్రి అయినా పెద్దగా రెస్పాన్స్ లేదు.

**ఎనిమిది నెలలు దాటుతున్నా...**

అయితే కాపు సామాజికవర్గం నుంచి కూడా ఈ విషయంలో పెద్దగా ఎవరూ బయటపడలేదు. అందరూ మౌనంగానే ఉన్నారు. ఎనిమిది నెలలయినా తమ గురించి, తమ కమ్యునిటీ గురించి పట్టించుకోవడం లేదన్న కొంత అసంతృప్తి అయితే ఉభయగోదావరి జిల్లాల్లో కనిపిస్తుంది. గత ఎన్నికల్లో తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేశాయి. ఆ జిల్లాలపై కూడా ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టింది లేదు. పర్యటించింది కూడా తక్కువే. మంత్రి వర్గ సమావేశాల్లోనూ తమ కమ్యునిటీ ప్రయోజనాల గురించి ప్రస్తావించిన సందర్భం లేకపోవడం వారిని ఒకరకంగా ఇబ్బంది పెడుతుంది. ప్రస్తుతానికి వారు సైలెంట్ గా ఉన్నప్పటికీ, కొద్దికాలమైన తర్వాత అయినా తమను గురించి పట్టించుకుంటారన్న ఆశతో ఉన్నారు. మరి పవన్ ఏం చేస్తారో అన్నది వేచిచూడాల్సిందే.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో.. హరీష్‌రావు పీఏ అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

కేసులో ఏ1గా హరీష్ రావు, ఏ2గా రాధాష్టన్ రావు ఉన్నారు. వంశీకృష్ణ, సంతోష కుమార్, పరశురాములు కలిసి ఓ రైతు గుర్తింపు కార్డులతో సిమ్ కార్డు కొనుగోలు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని, సిద్దిపేట జిల్లాలో చక్రధర్ గౌడ్ ఎలాంటిసా మాజిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా బెదిరించారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఆరోగ్యశ్రీ డిపార్టుమెంట్‌లో పనిచేస్తూ అవినీతికి పాల్పడినట్టు హరీష్‌రావు పీఏ వంశీకృష్ణపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు ఉన్నప్పుడు ఆయన పేషీలో వంశీకృష్ణ పనిచేశారు.

# దేశంలో ఏ సీఎం కూడా వారానికోసారి ఢిల్లీ వెళ్లరు

- మొదటి పేజి తరువాయి

అమలుచేస్తామని చెప్పి చేయలేదన్నారు కిషన్ రెడ్డి. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాల భర్తీ తప్ప.. పార్టీ ఇచ్చిన కొత్త ఉద్యోగాలేమి లేవన్నారు. ప్రజా వ్యతిరేకతను మరల్చేందుకు లేని విషయాలను సీఎం మాట్లాడుతున్నారని విమర్శించారు. ఘాటుగా, ఆవేశంగా మాట్లాడితే ప్రజలు ఎక్కువ రోజులు భరించరని సూచించారు. అందినకాడికి అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీసే పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. భూములు అమ్మడం, సొమ్ము చేసుకోవడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ పనిచేస్తోందని ఆరోపించారు. వనరులు సమకూర్చుకునే అంశంలో ప్రణాళిక లేదు.. ఇచ్చిన హామీలు అమలుచేసేందుకు రోడ్డు మ్యాప్ కూడా లేదని ఎద్దేవా చేశారు. గుడ్డెద్దు చేనులో పడ్డట్లు కాంగ్రెస్ పరిపాలన ఉందని సెటైర్లు వేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కు గడ్డు కాలమే..బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు దొందూ దొందే అని మండిపడ్డారు కిషన్ రెడ్డి.

# నదీ జలాలను ఏపీ తన్నుకుపోతుంటే రేవంత్ సర్కారులో చలనం లేదు

- మొదటి పేజి తరువాయి

గత మూడు నెలలుగా ఈ తంతు జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తమాషా చూస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాడు కేసీఆర్ గోదావరి, కృష్ణా జలాల్లో ప్రతి బొట్టును కూపాడుకుంటూ బీడు భూములను సస్యశ్యామలంగా మార్చారని... కానీ కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే పంట పలాలను బీడుగా మార్చేసిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రాతిపదికన తెలంగాణ ఏర్పడిందని... అలాంటి రాష్ట్రంలో ఒక్కొక్కటిగా అన్నింటినీ రేవంత్ సర్కారు నాశనం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు.

ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కృష్ణా జలాల నుంచి 646 టీఎంసీల నీటిని వినియోగించుకున్నా, కాంగ్రెస్ సర్కారు అడ్డుకోవడంలేదని ఆగ్రహం వెలిబుచ్చారు.

# మేడ్చల్‌లో పట్టపగలే దారుణహత్య

- మొదటి పేజి తరువాయి

తమ్ముడు, వరుసకు తమ్ముడయ్యే మరో యువకుడు కలిసి కత్తులతో కసి తీర పొడిచి దారుణంగా హత్య చేశారు. ఈ హత్యకు కారణం కుటుంబ కలహాలేనని పోలీసులు దర్యాప్తులో తేల్చారు. మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమారం పేటకు చెందిన గన్యా మేడ్చల్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఉద్యోగరీత్యా కుటుంబంతో సహా మేడ్చల్ లో నివాసం ఉంటున్నాడు. ఆయనకు ఉమేష్, రాకేష్ అనే ఇద్దురు కొడుకులు ఉన్నారు. పెద్ద కొడుకు ఉమేష్ గత కొద్ది రోజులుగా ఏ పని చేయకుండా జులాయిగా తిరుగుతూ మద్యం మత్తులో వచ్చి తల్లిని కొట్టి వేధింపులకు గురి చేస్తున్నాడని విసిగిన రాకేష్.. బంధువుల అబ్బాయి లక్ష్మణ్ తో కలిసి ఇద్దరు ఉమేష్ తో గొడవ పడ్డారు. అతను తప్పించుకుని జాతీయ రహదారిపైకి రావడంతో అక్కడే కింద పడేసి కత్తులతో పొడిచి హత్య చేశారు. నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఉమేష్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# పోంజీ స్కామ్ కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసిన సైబరాబాద్ పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** పోంజీ స్కామ్ కేసులో సైబరాబాద్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ కావ్య నల్లూరి, వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెలను సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు పెట్టుబడుల పేరిట 6,979 మంది నుంచి రూ.1,700 కోట్లు వసూలు చేసినట్టు గుర్తించారు. భారీ ఎత్తున వసూలు చేసినప్పటికీ, తిరిగి డిపాజిటర్లకు రూ.850 కోట్లు మాత్రమే చెల్లించారు. వసూలు చేసిన డబ్బును 14

షెల్ కంపెనీలకు బదిలీ చేశారు. ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కంపెనీ జనవరి 15న బోర్డు తిప్పేయడంతో డిపాజిటర్లు లబోదిబోమన్నారు. సైబరాబాద్ పోలీసులు ఈ కేసులో మొత్తం 20 మందిని నిందితులుగా చేర్చారు.

# కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పాలనను 9 నెలలకే అసహ్యించుకుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు అభ్యర్థులు కరవయ్యారు: లక్ష్మణ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరవయ్యారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. బీజేపీ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపిస్తే ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అవుతారని వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ సర్కారు అవినీతిలో కూరుకుపోయిందని... గత ప్రభుత్వంలో 3-4 శాతం కమీషన్ తీసుకుంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 శాతం వరకు కమీషన్ తీసుకుంటున్నారనివిమర్శించారు.

# పేరుపేరునా కృతజ్ఞతలు... ట్రోలర్స్ కు ఈ విధంగా బదులిచ్చిన శ్యామల

- మొదటి పేజి తరువాయి

విజృంభించారు. రికార్డింగ్ డ్యాన్సులు, టైరు బళ్లపై డ్యాన్సులు అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిపై శ్యామల ఆసక్తికరంగా స్పందించారు. “మీరు నాపై చూపించిన అపారమైన ప్రేమ, అనురాగం, ఆప్యాయతలకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను చిన్నప్పటి నుంచి నా కుటుంబం కోసం అనేక కష్టాలను ఎదుర్కొంటూ, ఎన్నో పరీక్షలను తట్టుకుని జీవితపోరాటంలో ముందుకు సాగాను. అలాంటి నా చిన్ననాటి జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేసేందుకు మీరు పడిన శ్రమను మాటల్లో వ్యక్తం చేయలేను.

నా బాల్య స్మృతులను వెతికి... నా హృదయానికి చేరువగా ఉండే ఫొటోలను

నా వరకు తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మీ ప్రేమ, ఆదరణ, నమ్మకానికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను” అంటూ శ్యామల కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ట్రోలర్స్ ప్రచారం చేస్తున్న ఫొటోలను కూడా ఆమె పంచుకున్నారు.

# రాహుల్ ది బ్రాహ్మణ కుటుంబం... సందేహాలుంటే బండి సంజయ్ తెలుసుకోవాలి

- మొదటి పేజి తరువాయి

కులాన్ని వాడుకోలేదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ క్రిస్టియన్ అని బండి సంజయ్ మాట్లాడుతున్నారు... తండ్రి కులమే పిల్లలకు వర్తిస్తుందని బీజేపీ నేతలకు తెలియదా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# ఎన్టీఆర్ ను వెండితెరకు పరిచయం చేసి కృష్ణవేణి ప్రత్యేక గుర్తింపు పొందారు

- మొదటి పేజి తరువాయి

బహుముఖ ప్రజ్ఞ చాటుకున్నారని కొనియాడారు. ఎన్టీఆర్ ను, ఘంటసాలను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేయడం ద్వారా కృష్ణవేణి ప్రత్యేక గుర్తింపు పొందారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. కృష్ణవేణి గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని వివరించారు.

# ‘గ్రోక్3’ని మించింది ఈ భూమ్మీద లేదు

- మొదటి పేజి తరువాయి

లేదని అన్నారు. ఇది మంగళవారం ఉదయం 9.30 నిమిషాల నుంచి అందుబాటులోకి రానుందని వెల్లడించారు.

కాగా, గ్రోక్3లో టెక్ట్స్ టు వీడియో ఫీచర్ కూడా ఉంటుందని తెలుస్తోంది. గ్రోక్3 రాక నేపథ్యంలో ఏఐ రేసు మరింత ఆసక్తికరంగా మారనుంది.

# అలనాటి సినీ నటి, నిర్మాత కృష్ణవేణి మృతిపై మాజీ సీఎం జగన్ స్పందన

- మొదటి పేజి తరువాయి

జీవించి పరమపదించిన ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను” అంటూ జగన్ పేర్కొన్నారు.

# బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్.. వెలవెలబోతున్న చికెన్ సెంటర్లు

- మొదటి పేజి తరువాయి

ఆదివారం కావడంతో మటన్, చేపలు కొనుగోలు చేస్తున్నారు.

ప్రజల్లో బర్డ్ ఫ్లూ భయం పెరుగుతున్నా చికెన్ ధరల్లో మాత్రం మార్పు కనిపించడంలేదు. కిందటి వారం కేజీ చికెన్ రూ.220 నుంచి రూ.240 ఉండగా.. ఈ రోజు హైదరాబాద్, విజయవాడలో రూ.220, చిత్తూరులో రూ.160 కి అమ్ముతున్నారు. చికెన్ అమ్మకాలు పడిపోవడం, గిరాకీ పెరగడంతో చేపల వ్యాపారులు రేట్లు పెంచి అమ్ముతున్నారు.

# 42 మంది కార్మికులను చిదిమేసిన బంగారు గని

ఓ బంగారు గని కుప్పకూలిన ఘటన ఆఫ్రికా దేశం మాలిలో చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 42 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మాలి దేశంలోని తూర్పు ప్రాంతంలో ఉన్న ఈ గని కొందరు చైనా జాతీయులు నిర్వహణలో ఉంది. ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడడంతో కార్మికులు తప్పించుకోలేకపోయారు. కొన్ని రోజుల వ్యవధిలోనే మాలి దేశంలో జరిగిన రెండో ప్రమాదం ఇది. గత నెల 29న కొలికోరో ప్రాంతంలో ఉన్న ఓ బంగారు గని కూలిపోయిన ఘటనలోనూ ప్రాణనష్టం జరిగింది. మాలి దేశం ఆఫ్రికాలోని మూడో అతి పెద్ద బంగారం ఉత్పత్తిదారుగా ఉంది. ఇక్కడి జనాభాలో 10 శాతం కంటే ఎక్కువమంది గనులపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నారు. గతేడాది కూడా మాలిలో ఓ బంగారు గని కుప్పకూలి 70 మంది మృత్యువాతపడ్డారు. ఇక్కడి గనుల్లో చాలా వరకు అనుమతులు లేనివే ఉంటాయని తెలుస్తోంది.

# ఏపీపై జీబీఎస్ వ్యాధి అటాక్.. గుంటూరులో మహిళ మృతి.. ఆ 16 మంది పరిస్థితి ఏంటో..?

అమరావతి: ఏపీలో జీబీఎస్ వ్యాధి దాడి మొదలైంది. ఆంధ్రాలో 17 మంది జీబీఎస్ లక్షణాలతో బాధపడుతుండగా తొలి %+దీూ%(గిలైన్ బారీ సిండ్రోమ్) మరణం ఆదివారం నమోదైంది. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో కమలమ్మ అనే మహి ఈ న్యూరోలాజికల్ డిజార్డర్ కారణంగా ప్రాణాలు కోల్పోయింది. కమలమ్మకు రెండ్రోజుల క్రితం తీవ్రమైన జ్వరం వచ్చింది. కాళ్లు రెండూ చచ్చుబడిపోయాయి. దీంతో.. ఆమెను కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. %+దీూ% లక్షణాలు కనిపించడంతో వైద్యులు పరీక్షలు చేసి అందుకు తగిన చికిత్సను అందించారు. అయినప్పటికీ ప్రయోజనం లేకపోయింది.


ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లికి చెందిన కమలమ్మ ఆదివారం గులియన్ బారే సిండ్రోమ్ తో బాధపడుతూ చనిపోయింది. ఇలా.. ఏపీలో తొలి జీబీఎస్ మరణం నమోదు కావడం గమనార్హం. కమలమ్మ మాత్రమే కాదు గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో మరికొందరు బాధితులు కూడా ఈ తరహా లక్షణాలతో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

**అసలు జీబీఎస్ అంటే ఏంటి..?**

మన శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టం) పొరపాటుగా నాడీ వ్యవస్థపై దాడి చేయడం వల్ల వచ్చే అరుదైన వ్యాధే గిలైన్ బారీ సిండ్రోమ్(జీబీఎస్). సాధారణంగా బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్లు జీబీఎస్ కు దారి తీస్తాయని డాక్టర్లు చెప్తున్నారు. కానీ దీనికి కచ్చితమైన కారణం ఏమిటో తెలియదు. మహారాష్ట్రలో కలుషిత నీరు లేదా ఆహారం వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుండవచ్చని భావిస్తున్నారు. కాగా, ఈ వ్యాధి వచ్చినవారిలో కండరాలు, అవయవాలు బలహీనమై, పక్షవాతానికి దారితీయొచ్చు.

## జనసేన పార్టీలో 300 మందితో చేరిన వైస్సార్సీపీ 39 వ వార్డ్ నాయకురాలు కొల్లి సింహచలం

- సింహాచలంకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- శ్రీకనక మహాలక్ష్మి ఆలయ మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం సహా పార్టీలో చేరిన 39వ వార్డు వైస్సార్సీపీ నేతలు




**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ మహిళా నేత, కనక మహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం ఆదివారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెకు నగర పార్టీ కార్యాలయంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ గతంలో ఎలా ఉన్నా ఇప్పుడు మాత్రం జనసేనలో అందరికీ స్వేచ్ఛ ఉంటుందని, కూటమి పథకాల్ని అందరికీ చేర్చడంలో కొల్లి సింహాచలం, కార్పొరేటర్ సాధిక్ బాధ్యత వహించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో సింహాచలం పోటీ కార్పొరేటర్ గా పోటీ చేస్తారని, గెలుస్తారని జోస్యం చెప్పారు. పార్టీకి రెండు కళ్లుగా సాధిక్, సింహాచలం... వీరిద్దరూ పనిచేయాలన్నారు. మాటలు తక్కువ పని ఎక్కువ అన్నట్టు ఉండాలన్నారు. కొల్లి సింహాచలం మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో వంశీకృష్ణ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితురాలినై జనసేనలో చేరానన్నారు. 39వ వార్డుకు చెందిన జాలర్లు, శెట్టిబలిజ, వాడబలిజ, ముస్లిం మైనార్టీ నేతలంతా జనసేనలోకి తనతో పాటే వచ్చి చేరారన్నారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ జనసేన నేతలు హాజరై మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో నెల్లి సోమేశ్, కొల్లి శ్రీనుకుమార్, పోలవరపు అప్పలరాజు, దేముడు, సీ మెన్ శ్రీను, వేణు, గణేష్, సలీం, హాబీబా, నాని, పైడిరత్నం, పోలరాజు, బురద రాజు తదితరులతో పాటు జనసేన మైనార్టీ నాయకులు హీరా తదితరులు పాల్గొన్నారు.

## 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం.



**హైదరాబాద్ పెన్ పవర్:** భద్రాచలం రాఘవ నిలయం (రెడ్డి సత్రం) నందు మార్చి 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కూనవరం రోడ్డు పాత గుండాల జాతీయ రహదారి 30 భద్రాచలం నుండి 4 కిలోమీటర్ల దూరంలో రోడ్డు సమీపంలో 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాలను ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు పట్టణ ప్రముఖుల. ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.

స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం చేసే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో మహిళలు పిల్లలు జంటలు జంటలుగా కుటుంబ సమేతంగా వచ్చి ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా తెలిసినవారు వారి ద్వారా వారు బంధువులకు కూడా తెలియపరిచేలా చేయాలని ప్రజలని కోరారు మహిళల కొరకు సుమంగళి యాగం. కుంకుమార్చన.. కార్యక్రమం ఉన్నది అలాగే విద్యార్థుల కొరకు హయగ్రీవ యాగం మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు ప్రతిరోజు కూడా యజ్ఞం జరిగే సమయంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించవచ్చని భక్తులని కోరారు 12 రోజులు కూడా విశేషమైన యజ్ఞం జరుగుతుందని అందులో తమ తమ వంతుగా అక్కడికి విచ్చేసి విశేషమైన సేవలను కూడా అందించ వచ్చని అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని స్వామీజీ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థపకా చార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ చార్య స్వామి, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు. నాయకులు, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, దార బాలాజీ, అష్ట లక్ష్మీ వైభవ దీపిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆరువేల పింఛన్ వెంటనే అమలు చేయాలి.



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ లో ఒకటైన వృద్ధులకు 4000 దివ్యాంగుల కు 6000 పింఛన్ పెంచుతామని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం దాటినా కూడా వీటిపై స్పందించకపోవడం దారుణమని భద్రాద్రి ఫిజికల్ హ్యాండీ క్యాప్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అన్నం సత్తిబాబు అన్నారు కొత్త పింఛన్లు రాక పాత పింఛన్లతోనే దివ్యాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు హెచ్ఐవి గీత కార్మికులు అనేకమంది ఆసరా పింఛన్ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొత్త పింఛన్లు ఎప్పుడు పెంచుతారా అని ఎదురుచూస్తున్నారని తక్షణం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పింఛన్ల కోసం సైట్ ఓపెన్ చేసి కొత్తవారికి పాత లబ్ధిదారుల కు ఆసరా పెన్షన్లు తక్షణం పెంచే విధంగా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని లేదంటే రానున్న పంచాయతీ ఎలక్షన్లో ఓట్లు భారీగా చీలిపోయే అవకాశం ఘోరంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమం లో పుప్పాల రమేష్ మదెల లక్ష్మయ్య బద్దా శీను కృష్ణ చైతన్య ఆనంద్ దుర్గాప్రసాద్ కృష్ణకుమారి రాజేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం విద్యకు బడ్జెట్ ను కేటాయించాలి.

- నాణ్యమైన విద్య, యువత సాధికారత కోసం ఎస్.ఐ.ఓ కట్టుబడి ఉంది.
- ఎమ్మెల్యే కూనంనేనిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎస్.ఐ.ఓ విద్యార్థి సంఘం



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం విద్యకు బడ్జెట్ ను కేటాయించాలనీ ఎస్.ఐ.ఓ పట్టణ అధ్యక్షుడు మీర్జా వహీద్ అలీ బేగ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంభశివరావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్.ఐ.ఓ ప్రతినిధి బృందం మాట్లాడుతూ రాబోయే 2025-26 తెలంగాణ బడ్జెట్ సెషన్ లో విద్యా బడ్జెట్‌ను పెంచడానికి కీలక సిఫార్సు చేయాలని , రాష్ట్ర బడ్జెట్‌లో 20శాతం విద్యకు కేటాయించేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలని, సాంకేతిక విద్య అందించి ,యువత నైపుణ్యాభివృద్ధికి కృషి చేయాలని, పెండింగ్‌లో ఉన్న విద్యాసంస్థలు మరియు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న 72, 220 పోస్టుల భర్తీ చేయాలని, తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థుల సాధికారత కోసం మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకం చేపట్టాలని , ప్రభుత్వ పాఠశలల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనలు కృషి చేయాలని, సాంకేతిక విద్యా విస్తరణ, జిల్లా స్థాయి క్రీడలు మరియు నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు చేసి తక్షణ అవసరాలను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలనీ ప్రతినిధి బృందం కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎస్.ఐ.ఓ చేపట్టిన ఆందోళనలను అభినందిస్తూ రానున్న బడ్జెట్ సెషన్‌లో బడ్జెట్ విధాన నిర్ణేతల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మహమ్మద్ షరీఫ్ వైస్ ప్రెసిడెంట్ జె.ఐ.హెచ్ మరియు మొహమ్మద్ సమీర్ యూనిట్ సెక్రటరీ, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం విధి విధానాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**హైదరాబాద్ పెన్ పవర్:** మధ్యాహ్న భోజన పథకం అమలు మరియు విధి విధానాలను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించబడుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు మరింత మెరుగైన రీతులలో సమర్థవంతంగా నిర్వహించేందుకు గాను కార్యాచరణ పథకాన్ని తయారు చేసే క్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ను ప్రత్యేక పరిశీలన చేసి నివేదికలు సమర్పించాలని కోరిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మధ్యాహ్నం భోజన పథకం అమలు అయ్యే విధానం పాఠశాలల స్థాయి నుండి హాజరు, రోజువారి హాజరు రిపోర్టుల సమర్పణ మరియు ఎంఈఓ కార్యాలయాల్లో సిద్ధం చేసే బిల్లుల వివరాల గురించి కలెక్టర్ పరిశీలించారు. కొత్తగూడెం విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథక లక్ష్యాలు- అమలు విధానాలు- పాఠశాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా రిపోర్టులు పంపిస్తున్నారు మరియు బిల్లులు వాటి మంజూరు కు సంబంధించిన పూర్తి వివరాలను విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, కొత్తగూడెం ఎంఈఓ ప్రభు దయాల్ మరియు ఫైనాన్సు అధికారి శ్రీనివాస్ రావు లను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకం అమలులో ఉన్న లోపాలను అధిగమిస్తూ మరింత సమర్థవంతంగా ఎలా అమలు చేయాలని విషయం కులంకషంగా చర్చించారు. మధ్యాహ్న భోజన పథకం మెరుగైన రీతుల్లో అమలయ్యేలా, బిల్లులు మరింత వేగంగా మంజూరు అయ్యేలా కార్యాచరణ ప్రణాళికను కలెక్టర్ స్వయంగా రూపొందించారు. ఈ మేరకు కలెక్టర్ మరింత సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలా ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేయనున్నారు.

## కులగణన సర్వే మరో దరఖాస్తులకు, అవకాశం

**ఎంపీడీఓ చిన్న రెడ్డి**

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా నిర్వహించిన గత సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేలో తాళం వేసిన ఇండ్లు, ఆసక్తి లేకపోవడం మొదలైన కారణాల వలన సర్వేలో పాల్గొనని కుటుంబాల వారు మళ్లీ సర్వే కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల ప్రజలను ఎంపీడీఓ చిన్న రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. నేటి నుంచి ఈ నెల 28 తేదీ వరకు నమోదు చేసుకోవడం కొరకు ప్రభుత్వం మళ్ళీ అవకాశము కల్పించిందని, కావున సర్వే కాని కుటుంబాలు ఈ అవకాశం వినియోగించుకోనుటకు తేది 16.02.2025 నుండి 28.02.2025 వరకు ఉ. 10.00 గంటల నుండి సా. 5.00 గంటల వరకు ఎంపీడీఓ కార్యాలయములో ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తులు ఉంచబడినవి.




ఈ దరఖాస్తులు తీసుకొని వివరాలు నమోదు చేసి ఇవ్వలని ఎంపీడీఓ చిన్న రెడ్డి ప్రజలను కోరారు.

## కుల గణన సర్వేలో మున్నూరు కాపులకు తీరని అన్యాయం.



**మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పూదోట సూరిబాబు.**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేలో బీసీలలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపుల సంఖ్యా బలాన్ని తగ్గించే విధంగా సర్వే నిర్వహించారని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు పూదోట సూరిబాబు ఆరోపించారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర, రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ పిలుపు మేరకు మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ముందుగా గాంధీజీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు సూరిబాబు మాట్లాడుతూ దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల పైచిలుకు మున్నూరు కాపు లు జనాభా కలిగి ఉన్నారని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2014 సంవత్సరంలో 28 లక్షల జనాభా కలిగి ఉన్నారని లెక్కలు చెప్పగా , రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని కుదించి 14 లక్షలు ఉన్నట్లు తప్పుల తడకగా కులగనన సర్వే నిర్వహించారని ఆయన ఆరోపించారు. కుల గణన రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. తప్పుల తడకగా నిర్వహించిన కుల గణన సర్వే తిరిగి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలో హైదరాబాద్ నడిబొడ్డులో 10 లక్షల మందితో నిర్వహించే భారీ బహిరంగ సభకు మున్నూరు కాపు కుల బంధువులు అత్యధికంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల ఉపాధ్యక్షులు పత్తివాడ జగదీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొమ్ము బాలకృష్ణ, సంఘం సభ్యులు తుంపెల్లి ఏసురాజు, అల్లాడి వెంకటేశ్వరరావు, కెల్లా వేణుగోపాల్, మందా హరిబాబు, పిల్ల సతీష్, కెల్లా అశోక్, అయ్యప్ప రెడ్డి శ్రీధర్ , లంకా ప్రసాద్, కెల్లా పని కుమార్, కొండపల్లి నవీన్ , బైరెడ్డి విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ భూపతి రాజు జానకి రామరాజు కు సిపిఎం ఘన నివాళి.

నివాళులు అర్పించిన సిపిఎం జిల్లా నాయకులు.



**హైదరాబాద్ పెన్ పవర్:** సిపిఎం పార్టీ దుమ్ముగూడెం మండల నాయకులు కామ్రేడ్ భూపతి రాజు జానకి రామరాజు కు సిపిఎం ఘన నివాళి అర్పించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్ , మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి , కే బ్రహ్మాచారి, కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ,గడ్డం స్వామి, ఎం .చంద్రయ్య లు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ భూపతి రాజు పార్టీ పట్ల అచంచల విశ్వాసంతో పని చేశారని అన్నారు. దుమ్ముగూడెం మండలంలో పార్టీ కార్యక్రమాల్లో భూపతి రాజు చురుకుగా పాల్గొనేవారు అని అన్నారు.ఆయన మరణం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్,కు చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి శ్రీ మల్లన్న జాతర కు ఆహ్వాన పత్రం అందజేత,

చేగుంట మండల పరిదిలోని ఇబ్రహీంపూర్ గ్రామం లో






**హైదరాబాద్ పెన్ పవర్:** యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ మల్లికార్జున (మల్లన్న )జాతర కు రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నేడు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు అలాగే దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందచేశారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్.కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్, దొరగొల్ల పోచయ్య,మఠం శ్రీశైలం,దొరగొల్ల గంగమల్లు, మఠం మల్లయ్య, ఎర్రగొల్ల యాదయ్య,దొరగొల్ల బిక్షపతి,చాకలి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఎస్ ఎస్ సీ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్.

**హైదరాబాద్ పెన్ పవర్:** పాల్వంచ పట్టణంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో సేవలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర కన్వీనర్, టి ఎస్ టి టి ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబులాల్ నాయక్ ఆధ్వర్యంలో పాఠశాల హెచ్ఎం భద్రు నాయక్ అధ్యక్షాతన పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ నిర్వహించి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి డి దీక్షిత్ రెండవ బహుమతి ఎస్ పార్థు గెలుచుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షులు రమేష్ రాథోడ్ టిఎస్ టిటిఫ్ జనరల్ సెక్రెటరీ బాలకృష్ణ చౌహాన్ సేవాలాల్ సేన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్ సేవాలాల్ పాల్వంచ మండలా అధ్యక్షుడు పరమేష్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు అనిత సునీత. లక్ష్మణ్ నాయక్ డీలర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అర్ధవీడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా సుధాకర్ రావు ఎన్నిక






**అర్ధవీడు, పెన్ పవర్ , ఫిబ్రవరి 16**

అర్ధవీడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మోదాల సుధాకర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఆదివారం మండల కేంద్రమైన అర్ధవీడు శ్రీ కోదండ రామస్వామి దేవాలయం నందు ప్రధాన కార్యదర్శి మోదాల శ్రీనివాసరావు నిర్వాహణలో అర్ధవీడు మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గ నైజింగ్ కార్యదర్శి మరియు ప్రకాశం జిల్లా ఎన్నికల అధికారి ముమ్వల శ్రీనివాసులు , ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు మరియు ఎన్నికల పర్యవేక్షణ బొంతల సుధీర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మోదాల సుధాకర్ రావు ను ఆర్యవైశ్యులు అర్ధవీడు మండల ఆర్యవైశ్య అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సంధర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు సుధాకర్ కు అభినందనలు తెలిపారు. అనంతరం ముమ్వల శ్రీనివాసులు, బొంతల సుధీర్ లను ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. అర్ధవీడు మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరగడం పట్ల ఎన్నికల అధికారి ముమ్వల శ్రీనివాసులు , ఎన్నికల పర్యవేక్షకులు బొంతల సుధీర్ లు ఆర్యవైశ్య లకు అభినందనలు తెలిపారు.





## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి !!

**కోమరోలు మండలం అలసందల పల్లె లో**

**జి.బి. యెస్ వైరస్ కలకలం**

**జిల్లా లోనే మొదటి కేసుగా పరిగణన**

**గుంటూరు లోని జి.జి యెస్ హాస్పటల్ లో మహిళకు చికిత్స**

**లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి**

**బిజెపి నాయకులు అప్పిశెట్టి**



**గిద్దలూరు పెన్ పవర్ ఫిబ్రవరి16**

జి.బి. యెస్ వైరస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ శంకర్ పేర్కొన్నారు కోమరోలు మండలం అలసందల పల్లె లో జిబిఎస్ వైరస్ నేపథ్యంలో అప్పిశెట్టి ఉదయశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన వైద్యం పొందాలని, తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని , సాధ్యమైనంత వరకు మాస్క్ ధరించాలని ఆయన కోరారు, శానిటైజర్ లను ప్రతి ఒక్కరు వినియోగించాలన్నారు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. అప్రమత్తంగా ఉంటే వ్యాధిని దూరం చేయవచ్చు అన్నారు. వైద్యాధి కారులు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహిచాలని కోరారు. పారిశుధ్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి గ్రామాలు శుభ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. గుంటూరు లోని జి.జి ఎస్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న అలసందల పల్లె గ్రామానికి చెందిన కమలమ్మ అనే మహిళ ఆదివారం వైద్యశాలలో మృతి చెందడం పట్ల అప్పిశెట్టి ఉదయ శంకర్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు కుటుంభం సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియ చేశారు. ప్రజలు జ్వరం, కాళ్ళ నొప్పులు తదితరాలు ఉంటే వెంటనే వైద్యుల ను సంప్రదించి చికిత్స తీసుకోవాలని , కలుషిత నీరు త్రాగటం వలన ఈ వ్యాధి సంకమిస్తుందని, అంటు వ్యాధి కాక పోయినా అప్రమత్తంగా ఉండాల్సిందే నన్నారు.

## పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి





**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 16**

పారిశుద్ధపు పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హెచ్చరించారు ఆదివారం నాడు ఆయన పొదిలి పట్టణంలో విస్తృతంగా పర్యటించడంతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన పంచాయితీ వార్డుల్లో చెత్త సేకరణ కోసం ఇటీవల మంజూరైన నూతన ట్రాక్టర్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధపు నిర్వహణ పట్ల రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధాసక్తులు చూపిస్తుందన్నారు అందువల్ల అధికారులు పారిశుద్ధపు నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించవద్దని నారాయణరెడ్డి సూచించారు అనంతరం ఆయన దర్శి రోడ్ లోని నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ను ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రారంభించి, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు తర్వాత పట్టణ శివారులోని కాటూరి వారి పాలెం గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు వల్ల వేసవికాలంలో పొదిలి పట్టణంలోని రైతులతో పాటు పరిసర గ్రామాలైన బుచ్చన్న పాలెం, కొత్తపాలెం, అన్నవరం, కాటూరి వారి పాలెం, పొదిలి లోని గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా సమర్థవంతంగా జరిగేందుకు వీలు కలుగుతుందన్నారు అలాగే మండలంలోని ఏలూరు గ్రామంలో కూడా నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించడం జరుగుతుందని, ఇందువల్ల నిరాటంకంగా విద్యుత్ సరఫరా అందిస్తామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కరాటే పోటీల్లో సత్తా చాటిన పొదిలి విద్యార్థులు





**పొదిలి, పెన్ పవర్ ఫిబ్రవరి 16**

కరాటే పోటీల్లో పొదిలికి చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు ఆదివారం నాడు అద్దంకి పట్టణంలో జరిగిన కరాటే పోటీల్లో పాల్గొన్న పొదిలి లోని రాజు కరాటే సెంటర్ కు చెందిన 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఆయా పోటీల్లో 20 మంది గోల్డ్ మెడల్స్ సాధించగా, ఐదు మంది సిల్వర్ మెడల్స్, మరో ఐదు మంది విద్యార్థులు బ్రాంచ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా సీనియర్ కరాటే గ్రాండ్ మాస్టర్ వి రవి తన శిష్యుడు అయిన రాజు మాస్టర్ తోపాటు అతని శిష్యరికంలో కరాటే నేర్చుకొని వివిధ స్థాయి మెడల్స్ ను సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా జిల్లా పి ఎం పి అసోసి యేషన్ అధ్యక్షులు సయ్యద్ ఇమాంస అభినందన సభలో పాల్గొని కరాటే మాస్టర్ రాజు, మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## అయినముక్కల గ్రామంలో దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్





**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 16**

మండలంలోని ఆయనముక్కల గ్రామంలో యక్కంటి రామిరెడ్డి తండ్రి ఇటీవల మరణించిన యక్కంటి బ్రహ్మారెడ్డి దశదినకర్మలలో ఆదివారం యర్రగొండపాలెం శాసనసభ్యులు రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో వైయస్సార్సీపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి మాజీ సర్పంచ్ యక్కంటి లింగారెడ్డి. యక్కంటి వీరనారాయణరెడ్డి. మండల పరిషత్తు మాజీ యక్కంటి ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి. మాజీ మండల పరిషత్ అధ్యక్షులు జోగి వెంకటనారాయణ.యక్కంటి సుబ్బారెడ్డి .సుబ్బారెడ్డి గురువారెడ్డి చిట్టి వెంకటేశ్వర రెడ్డి అల్లు వెంకట రమణారెడ్డి వెన్నా వెంకటేశ్వర్ రెడ్డి చిట్యాల శ్రీనివాసరెడ్డి కాశిరెడ్డి సాదం పిచ్చయ్య.దేవండ్ల సురేష్. వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి 50,000 విరాళం అందించిన మల్లెబోయిన

### మల్లె బోయిన ను అభినందించిన డాక్టర్ ఉగ్ర



**పెన్ పవర్,పామూరు,ఫిబ్రవరి16.**

గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కనిగిరిలోని ప్రభుత్వ వైద్యశాలను వసతుల్లో కార్పొరేట్ వైద్యశాలకు దీటుగా సిద్ధం చేస్తున్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందనీయుడని, ఆయన సేవలను మెచ్చి ప్రభుత్వ వైద్యశాలకు రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, యారవ శ్రీనివాసులు వారి చేతుల మీదుగా ఉడుతాసాయంగా తన వంతు 50వేలు విరాళం అందించినట్లు తిరగలదిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా మల్లెబోయిన మాట్లాడుతూ డాక్టర్ ఉగ్ర నేతృత్వంలో కనిగిరి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన గురు బ్రహ్మం, మహిళా నాయకురాలు ఆవుల రవణమ్మ పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

# జీబీఎస్ వ్యాధి పై ఆందోళన వద్దు

– రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి 16**

జీబీఎస్ వ్యాధితో ప్రకాశం జిల్లా మహిళ మృతి చెందిన ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి స్పందించారు. జీబీఎస్ వ్యాధి పట్ల ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జీబీఎస్ అంటు వ్యాధి కాదని,ఈ వ్యాధికి అన్ని ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే డాక్టర్లు వెంటనే తగిన వైద్యం అందించాలని దీనిపై ఇప్పటికే ముఖ్యమంత్రి సమీక్ష చేశారని తెలిపారు.ప్రజారోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని, ఈ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు.

# నేడు పేర్నమిట్ట పరిసరాలలో విద్యుత్ అంతరాయం

**కార్పొరేషన్ ఒంగోలు,పెన్ పవర్ ఫిబ్రవరి16**

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా పేర్నమిట్ట, అంబేద్కర్ నగర్,ఈనాడు ఆఫీసు,ప్రతిభ కాలేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,టొబాకో బోర్డు, ద్వారకా నగర్,సమతనగర్, పీర్లమాన్యం, మంగమూరు రోడ్డు ఆశ్రమం, కామేపల్లివారిపాలెం తదితర ప్రాంతాలలో సోమవారం ఉదయం 10 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి.ఈ.ఈ. కె వి పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

# వైసీపీ కోటలో టిడిపి జెండా

## మోపాడులో వైసీపీని వీడి టిడిపిలో చేరిన 50 కుటుంబాలు





**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి16**

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై చంద్రబాబు నాయుడు పై, తనపై పూర్తి నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు పలువురు తెలిపారు. ఆదివారం

మండలంలోని మోపాడు గ్రామంలో వైసీపీకి చెందిన 50 కుటుంబాలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మోపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు మోరబోయిన గిడ్డయ్య యాదవ్, మాజీ జెడ్పిటిసి మోరబోయిన హుస్సేన్ రావు యాదవ్, రిజర్వాయర్ సూపర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు, సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య, యారవ సంజీవ ప్రసాద్ రెడ్డి, స్థానిక టిడిపి నాయకుల సమక్షంలో టిడిపిలోకి చేరికలు జరిగినవి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై చంద్రబాబు నాయుడు పై, తనపై పూర్తి నమ్మకంతో పార్టీలో చేరిన వారందరినీ అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# అలసందలపల్లిలో మెడికల్ క్యాంపు నిర్వహణ

**రాజుపాలెం పిహెచ్సి వైద్యాధికారిని రజాత్ భాను ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహణ.**

**జ్వరం ,ఒళ్ళు నొప్పులు ,తదితర వ్యాధులతో బాధపడే వారికి వైద్య పరీక్షలు, మందులు పంపిణీ.**

**జిబిఎస్ సోకిన కమలమ్మ మృతితో అలసందలపల్లి గ్రామంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్న వైద్య ఆరోగ్యశాఖ.**

**మరికొన్ని రోజులపాటు మెడికల్ క్యాంపు కొనసాగింపు.**

**జిబిఎస్ అంటువ్యాధి కాదని , ఆందోళన చెందవద్దని ప్రజలకు ధైర్యం చెబుతున్న వైద్యాధికారిని.**

**కమలమ్మ శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గడం వలననే మృతి చెంది ఉంటుంది.**







**కొమరోలు పెన్ పవర్ ఫిబ్రవరి 16**

కొమరోలు మండలం దద్దవాడ పంచాయతీలోని అలసందలపల్లి గ్రామంలో జిబిఎస్ వైరస్ సోకి ఆ గ్రామానికి చెందిన బైళ్ళ కమలమ్మ(50) మృతి చెందింది. రాజుపాలెం వైద్యాధికారిణి రజాత్ భాను తెలిపిన వివరాల మేరకు బైళ్ళ కమలమ్మ ఈనెల 2వ తేదీన అస్వస్థకు గురైంది .ఆ మేరకు ఆమెను గిద్దలూరు లోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స చేయించి గిద్దలూరు ప్రభుత్వ వైద్యాధికారుల సలహా మేరకు ఆమెను ఈ నెల మూడో తేదీన గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆమె రక్త నమూనాలను పరీక్షల నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్ కు పంపించారు. అక్కడి నుంచి శనివారం ఫలితాలు రావడంతో కమలమ్మకు జిపిఎస్ వ్యాధి సోకినట్లుగా శనివారం గుంటూరు ప్రభుత్వ వైద్యశాల అధికారులు నిర్ధారించారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుంచి సమాచారం అందడంతో గత రెండు రోజులుగా అలసందలపల్లి గ్రామంలో రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని షేక్ రజాత్ భాను ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నారు. మేరకు గ్రామంలో గత రెండు రోజులుగా ఇంటింటి సర్వే నిర్వహించి సాధారణ జ్వరం ,ఒళ్ళు నొప్పులు తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 73 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని ఆమె తెలిపారు .ఆ గ్రామంలో 165 గృహాలు ఉన్నాయని, 493 మంది జనాభా ఉన్నట్లుగా ఆమె తెలిపారు, మెడికల్ క్యాంపును సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు ,మార్కాపురం డిఎల్పిఓ భాగ్య జ్యోతి, ఒంగోలు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ డి బాల శంకర్రావు, కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ,ఈ ఓ ఆర్ డి బ్రహ్మయ్య తదితర అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కాగా గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కమలమ్మ ఆరోగ్య పరిస్థితి క్షీణించటంతో ఆదివారం సాయంత్రం ఆమె మృతి చెందినట్లుగా తమకు సమాచారం అందిందని వైద్యాధికారిని రజాత్ భాను తెలిపారు . అయితే జిబిఎస్ వ్యాధి అంటువ్యాధి కాదని ప్రాణాంతకమైన వ్యాధి కూడా కాదని , ఆమె తెలిపారు. గత ఏడాది అక్కపల్లె గ్రామానికి చెందిన ఒక యువకునికి జిపిఎస్ లక్షణాలతో వ్యాధి సోకిందని అయితే అతనికి సకాలంలో వైద్య సేవలు అందడంతో ఆ వ్యక్తి కోలుకొని ఆరోగ్యంగా ఉన్నాడని అని చెప్పారు .కాగా కమలమ్మ శరీరంలో వ్యాధినిరోధక శక్తి తగ్గిపోవడంతో ఆమె జిపిఎస్ వ్యాధి నుంచి కోలుకోలేకపోయిందని అందువలన ఆమె మృతి చెంది ఉంటుందని వైద్యాధికారిని తెలిపారు కావున ప్రజలు జిబిఎస్ వ్యాధి పట్ల భయాందోళన చెందవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సూచనలు సలహా మేరకు మరికొన్ని రోజులు అలసందలపల్లి గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పీహెచ్ఎన్ రజిని ,సిహెచ్ఓ రవికిరణ్ ,ఏఎన్ఎం లక్ష్మి ,ఆశా కార్యకర్తలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కోటపాటి వారి వివాహ వేడుకలో పాల్గొన్న ప్రముఖ నాయకులు


## ఎమ్మెల్యే.డాక్టర్ ఉగ్ర, దామచర్ల, ఇంటూరి రాజేష్.





**పెన్ పవర్, పామూరు, ఫిబ్రవరి16.**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్ రావు సోదరుడు కోటపాటి చంద్రశేఖర్ సుధారాణి ల కుమార్తె వివాహం పామూరు పట్టణంలోని పువ్వాడి కన్వెన్షన్ హాల్ నందు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ , కందుకూరు తెదేపా నాయకులు ఇంటూరి రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు యారవ శ్రీనివాసులు, ఎన్ నరసింహారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త తిరువీది జనార్దన్ రావు, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, సిఎస్ పు రం మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి, పువ్వాడి రామారావు, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు. పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# మొక్కజొన్న కంపెనీ ప్రతినిధులను పిలిపించండి

## ఆర్గనైజర్లకు ఏ డి ఏ ఆదేశం





**అర్ధవీడు, పెన్ పవర్, ఫిబ్రవరి 16**

అర్ధవీడు మండలంలో మొక్కజొన్న ను రైతులు సాగు చేశారని ఆశించిన మేరకు దిగుబడు రానందున మొక్కజొన్న ప్రతినిధులను పిలిపించి రైతులతో మాట్లాడాలని మార్కాపురం ఏడిఏ బాలాజీ నాయక్ మొక్కజొన్న ఆర్గనైజర్లకు ఆదేశించారు . మండలంలోని ఆర్గనైజర్లతో అర్ధవీడు రైతు బరోస కేంద్రం నందు ఆదివారం సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావేరి కొన్ని కంపెనీలు ఆశించిన మేరకు దిగుబడి తగ్గాయని కాబట్టి ఇప్పటికే తమకు రైతులు తెలియజేశారన్నారు. మొక్కజొన్న కంపెనీ ప్రతినిధులను పిలిపించి రైతులకు న్యాయం చేయాలని ఆదేశించారు . ఈ నెల 18 , 19 తేదీలలో రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ మొహమ్మద్ ,మొక్కజొన్న ఆర్గనైజర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దారుణం... అదనపు కట్నం ఇవ్వలేదని కోడలికి హెచ్ఐవీ అంటించారు!



**హైదరాబాద్ పెన్ పవర్:** అదనపు కట్నం కోసం మహిళలపై జరుగుతున్న దాడుల గురించి చెప్పే పనిలేదు! ఇలాంటి ఘటనలు ఇటీవల కాస్త తగ్గుముఖం పట్టినట్లున్నాయని భావించిన ప్రతిసారీ ఒక్కో ఘోరం వెలుగు చూస్తుంటుందని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో.. అదనపు కట్నం కోసం కోడలికి హెచ్ఐవీ కలుషిత ఇంజెక్షన్ ఇచ్చిన అత్తమామల ఘటన తాజాగా తెరపైకి వచ్చింది. అవును... ఎన్నిసార్లు అడిగినా అదనపు కట్నం ఇవ్వకపోవడంతో తమ కోడలికి హెచ్ఐవీ వైరస్ తో కలుషితమైన ఇంజెక్షన్ ఇచ్చారు అత్తమామలు. ఈ విషయం తెలుసుకున్న మహిళ తండ్రి స్థానిక కోర్టును ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. అత్యంత దరుణమైన ఈ ఘటన ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ లో జరిగింది. వివరాల్లోకి వెళ్తే... ఉత్తరప్రదేశ్ కు చెందిన యువతికి 2023 ఫిబ్రవరి 15న ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ కు చెందిన అభిషేక్ తో వివాహమైంది. ఈ సందర్భంగా వరుడికి రూ.15 లక్షల నగదు కట్నంగా ఇచ్చారు. ఈ క్రమంలో వీరి సంసారం సాఫీగానే సాగినట్లు అనిపించింది. అత్తింటివారు అమ్మాయిని బాగానే చూసుకున్నారు! ఈ క్రమంలో... కొంతకాలం తర్వాత స్కార్పియో కారు కొనడానికి పుట్టింటి నుంచి మరో పాతిక లక్షల రూపాయలు తీసుకురావాలని కోడలిని వేధించడం మొదలుపెట్టారు అత్తామామలు. దీంతో... తాము అంత మొత్తం ఇచ్చుకోలేమని యువతి తల్లితండ్రులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన అత్తామామ.. కోడలిని ఇంటి నుంచి గెంటేశారు.

అనంతరం ఊరి పెద్దల సమక్షంలో వారికి నచ్చజెప్పి యువతిని తిరిగి కాపురనికి పంపించారు. ఆ పంచాయతీలో బాగానే తలాడించిన అత్తమామలు.. మళ్లీ మొదటకు వచ్చారు. అదనపు కట్నం కోసం ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించారు. ఈ సమయంలో.. తమ కుమారుడికి మరో వివాహం చేయాలనే ఉద్దేశ్యంతో ఆమెను హత్య చేసేందుకు కుట్ర పన్నారు. ఇందులో భాగంగానే... కోడలికి హెచ్ఐవీ తో కలుషితమైన ఇంజెక్షన్ చేశారు. దీంతో... ఆమె ఆరోగ్యం క్షీణించడం మొదలయ్యింది. ఈ నేపథ్యంలో ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయగా.. హెచ్ఐవీ సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదే సమయంలో.. భర్త అభిషేక్ కు హెచ్ఐవీ నెగిటివ్ గా తేలిందని ఆమె తండ్రి వెల్లడించారు. దీంతో.. ఆమె అత్తమామలపై తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అయితే.. వారు నిందితులపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంతో బాధితురలు స్థానిక కోర్టును అశ్రయించిందని.. కోర్టు ఆదేశల మేరకు పోలీసులు వారిపై పలు సెక్షన్స్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని తెలిపారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# రైల్వే మంత్రి రాజీనామా చేయాల్సిందేనా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వరస రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. అవి కూడా పెద్ద ఎత్తున ప్రాణ నష్టాన్ని కలిగిస్తున్నాయి. దేశంలో దిగ్భ్రాంతి కలిగించే విధంగా రైల్వే వ్యవస్థ వల్లనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అంటున్నారుభారతీయ రైల్వే వ్యవస్థకు ప్రపంచంలోనే అతి పెద్ద వ్యవస్థగా ఉంది. అతి తక్కువ ధరకు సదూర ప్రాంతాలకు వేగంగా చేర్చడంలో రైల్వే వ్యవస్థను మించినది వేరేది లేదు. ఇదిలా ఉంటే భారతీయ రైల్వేలో నిర్లక్ష్యం ఉదాశీనత కొంత మేర ఉందని విమర్శలు ఉన్నాయి. వాటి ఫలితంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. తాజాగా చూస్తే న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాతి జరిగిన తొక్కిసలాటలో ఏకంగా 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు 14వ నంబర్ ప్లాట్‌ఫాంపై ఉండటంతో కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. అయితే, కుంభమేళాకే వెళ్లే స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు కూడా అదే సమయంలో 12, 13, 14 నంబర్ ప్లాట్‌ఫ్లాంపై ఉండటంతో ఒక్కసారిగా రద్దీ పెరిగి తొక్కిసలాట చోటుచేసుకుందని చెబుతున్నారు.

మహా కుంభమేళ ఆఖరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో రైల్వే శాఖ ప్రత్యేక రైళు ళ్ళ వేసినా చాలడం లేదు. మరో వైపు సమాచార లోపం కూడా వ్యవస్థలో నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విపక్షాలు అంటున్నాయి. ఇక చూస్తే కనుక రద్దీని అంచనా వేశామని అయితే అంతా క్షణాల్లో జరిగిపోయింది రైల్వే పేర్కొంది. ఈ ఘటనపై అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించినట్టు రైల్వే శాఖ తెలిపింది. వీటిని పక్కన పెడితే రైల్వే శాఖ నిర్వహణ తీరు గడచిన పదేళ్ల కాలంలో ఎలా ఉందో చెప్పడానికి అన్నట్లుగా దేశంలో అనేక ప్రమాదాలు జరిగాయి. బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే పాలనలో ఈ ప్రమాదాల సంఖ్య 638 నమోదైంది. రైల్వే ప్రమాదాలు అంతకు ముందుతో పోలిస్తే ఇవే తక్కువగా ఉన్నాయని అంటున్నా ఈ ప్రమాదాలు కూడా ఇంకా తగ్గించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణం అందించలేరా అన్న చర్చ సాగుతోంది. అదే సమయంలో రైల్వే వ్యవస్థలో పేరుకుపోయిన ఉదాశీనతకు కూడా తగిన పరిష్కారం చూపాల్సి ఉందని అంటున్నారు.

ఇక చూస్తే ఢిల్లీలో జరిగినది తొక్కిసలాట. దాని వెనక రైల్వే శాఖ నిర్లక్ష్యమే కనిపిస్తోంది. సరైన సమాచారం అందించలేకపోవడం తో పాటు రద్దీని సైతం అంచనా వేయలేకపోవడం ప్రయాణీకులకు అవసరమైన రైళ్ళను అందుబాటులోకి తీసుకుని రాలేకపోవడం వంటివి ఉన్నాయి. వీటి మీద విపక్షాలు అయితే గట్టిగానే విమర్శలు చేస్తున్నాయి. రైల్వే మంత్రి రాజీనామా అని కూడా డిమాండ్ వస్తోంది. అయితే రైల్వే మంత్రి రాజీనామా అన్నది రాజీకీయ పరమైన డిమాండ్. దాని కంటే ముందు రైల్వే వ్యవస్థలోని లోపాలను సక్రమంగా చక్కదిద్దాల్సిన అవసరం ఉందని అంటున్నారు. గతంతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం భారతీయ రైల్వేల కోసం రైలు భద్రత కోసం రూ.1,78,012 కోట్ల దాకా గడచిన ఆర్థిక సంవత్సరంలో కేటాయించింది. అలాగే సగటు వార్షిక వ్యయం రూ. 17,801 కోట్లగా ఖర్చు చేస్తోంది. వీటితో పాటు రైల్వే వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం అయితే ఉందని తాజా ఉదంతం తెలియచేస్తోంది. ఏది ఏమైనా అమాయక ప్రజలు తొక్కిసలాటలో ప్రాణాలను కోల్పోవడం మాత్రం అత్యంత బాధాకరం. ఇది రైల్వే వ్యవస్థకు కూడా అవమానకరమే అని అంటున్నారు.

# బీజేపీ కొత్త నినాదం - ట్రిపుల్ ఇంజిన్ సర్కార్!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నికల్లో బీజేపీ పాపులర్ నినాదం డబుల్ ఇంజిన్ సర్కార్.. ఇలా ప్రచారం చేసుకునే దేశంలో 15 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను స్థాపించింది బీజేపీ. అదేవిధంగా మరో ఐదు రాష్ట్రాల్లో బీజేపీ భాగస్వామ్య కూటమి అధికారంలో కొనసాగుతోంది. ఈ రాష్ట్రాల్లో అధికారం సాధించేందుకు బీజేపీ ఎక్కువగా డబుల్ ఇంజిన్ సర్కార్ స్థాపించాల్సిన అవసరం ఉందనే ప్రచారం చేసింది. అయితే ఇప్పుడు డబుల్ ఇంజిన్ సర్కారు బదులుగా ట్రిపుల్ ఇంజన్ అంటూ కమల నాథులు కొత్త పల్లవి ఎత్తుకున్నారు. అదేంటి కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే పార్టీ ప్రభుత్వం ఉండటమే డబుల్ ఇంజిన్ కదా.. మరి ట్రిపుల్ ఇంజన్ ఏంటా? అని అనుమానిస్తున్నారా? అయితే ఈ కథనం పూర్తిగా చదవండి..

దేశంలో 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చాక.. రాష్ట్రాల్లోనూ కాషాయ జెండా ఎగరేయాలని ప్రధాని మోదీ ప్లాన్ చేశారు. కేంద్రంలో అధికారం వచ్చిన నుంచి గత పదేళ్లుగా జరిగిన ఎన్నికల్లో బీజేపీకి కాస్త బలం ఉన్నా, ఆ రాష్ట్రంలో కమలం జెండా ఎగిరేలా వ్యూహ రచన చేశారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజకీయ చతురతతో దేశవ్యాప్తంగా కమలం హవా కొనసాగింది. 2014 నుంచి తాజాగా ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన వరుస ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాలు మెజార్టీ రాష్ట్రాల్లో కొలువుదీరాయి. మొత్తం 28 రాష్ట్రాలకు 15 చోట్ల బీజేపీ ప్రభుత్వాలే పాలిస్తున్నాయి.

డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటే నిధుల విడుదలలో సమస్య ఉండదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి అభివృద్ధిని పరుగులు పెట్టించవచ్చని ప్రతి ఎన్నికల్లోనూ ప్రచారం చేసేవారు బీజేపీ నేతలు. వారి మాటలను ప్రజలు విశ్వసించి పట్టం కట్టారు.



అయితే ఇప్పుడు బీజేపీ ప్రచారాన్ని మరింత విస్తరించింది. డబుల్ ఇంజన్ పోయి ట్రిపుల్ ఇంజన్ సర్కారు తెద్దామంటూ ప్రజలకు పిలుపునిస్తోంది. అయితే ట్రిపుల్ ఇంజిన్ ఏంటన్న సందిగ్ధత చాలామందిలో కనిపిస్తోంది. దీనికి తనదైన స్టైల్ లో సమాధానం చెప్పారు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేందర సచ్ దేవ్. ఢిల్లీ రాష్ట్ర అసెంబ్లీలో సుదీర్ఘ కాలం తర్వాత గెలిచిన బీజేపీ.. ఇప్పుడు తన నెక్స్ట్ టార్గెట్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అంటోంది. ప్రస్తుతం ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఆప్ చేతిలో ఉంది. వచ్చే ఏప్రిల్ లో కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఎలాగూ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు.. కార్పొరేషన్ లోనూ గెలిపించి ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేసేలా మద్దతు పలకాలని బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవ్ పిలుపునిస్తున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిన తర్వాత ఆప్ పార్టీకి చెందిన ముగ్గురు కార్పొరేటర్లు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన ఢిల్లీ ప్రజలకు ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ సాధనకు మద్దతు పలకాలని పిలుపునివ్వడం పొలిటికల్ సర్కిల్స్ లో చర్చకు దారితీసింది. ఏదైనా కమలనాథులు అనుకుంటే సాధించేవరకు విశ్రమించరని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు రుజువు చేశాయి. దాదాపు 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గద్దెపై జెండా ఎగరేసిన కమలం నేతలు నెక్స్ట్ తమ గురి కార్పొరేసన్ అంటున్నారు. మరి వారి ఆశలు ఫలిస్తాయా? డబుల్ ఇంజిన్ సర్కారుకు ఓటు వేసిన ప్రజలు.. ట్రిపుల్ ఇంజిన్ ప్రచారానికి మద్దతుగా నిలుస్తారో? లేదో? చూడాల్సివుంది.

# ప్రత్యర్థికి పదవి.. చక్రం తిప్పిన యనమల

**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు చాలా కాలం తర్వాత తన రాజకీయ చతురత ప్రదర్శించారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత తునిలో టీడీపీ జెండా ఎగరేసిన యనమల.. ఇప్పుడు మున్సిపాలిటీలోనూ పాగా వేసేలా పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి, తుని మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాకు పదవి వచ్చిన రోజే ఆయనను రాజకీయంగా దెబ్బతీశారు. దీంతో తుని రాజకీయం ఆసక్తికరంగా మారింది. తుని మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాను రెండు రోజుల క్రితమే కాకినాడ వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఆ పార్టీ నియమించింది. వరుసగా మూడుసార్లు తుని నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దాడిశెట్టి రాజా, గత ప్రభుత్వంలో మంత్రిగానూ పనిచేశారు. ఇక 2004 నుంచి 2019 వరకు జరిగిన వరుస ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీడీపీకి ఎదురుదెబ్బలే తగిలాయి. గత ఎన్నికల్లో తుని నుంచి వైసీపీ అభ్యర్థిగా రాజా పోటీ చేయగా, ఆయనపై యనమల కుమార్తె దివ్య పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇలా దాదాపు 20 ఏళ్ల తర్వాత తుని సీటు టీడీపీ వశమైంది.

అయితే చంద్రబాబు 4.0 ప్రభుత్వంలో యనమలకు షాక్ తగిలింది. ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న ఆయన పదవులపై ఆశ వదులుకోలేదు. 1995లో చంద్రబాబు తొలిసారి సీఎం అయిన నుంచి యనమల కీలక పదవులు నిర్వహించారు. ముఖ్యంగా ఆర్థిక మంత్రిగా చంద్రబాబు ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచేవారు యనమల. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో ఆయన పాత్ర ఏమీ లేకపోవడంతో పార్టీపై అసంతృప్తిగా ఉన్నారని ప్రచారం జరిగింది. దీనికితోడు గత ఏడాది డిసెంబరులో కాకినాడ సెజ్ భూములను రైతులకు తిరిగి



ఇచ్చేయాలని లేఖ రాశారు. అదే సందర్భంగా ఆయన కొన్ని వివాదాస్పద విమర్శలు చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆయన గ్యాప్ వచ్చినట్లు అనుమానాలు వ్యాపించాయి.

ఈ నేపథ్యంలో తాను పార్టీకి విధేయుడినని చెప్పుకున్న యనమల.. తన విధేయుత చాటుకునేందుకు తగిన సమయం కోసం వేచిచూశారని చెబుతున్నారు. అయితే తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప ఎన్నికకు కొద్దిరోజుల క్రితం షెడ్యూల్ విడుదలైంది. అయితే మున్సిపాలిటీలో వైసీపీకి బలం ఉండటంతో ఆ ఎన్నిక యనమలకు సవాల్ గా మారింది. ఇక ఇదే సమయంలో ఆయన రాజకీయ ప్రత్యర్థి మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు వైసీపీ ప్రమోషన్ ఇచ్చింది. దీంతో ఇటు సొంత పార్టీలో ప్రత్యర్థులకు.. చిరకాల రాజకీయ ప్రత్యర్థికి ఒకేసారి షాక్ ఇవ్వాలని భావించిన యనమల.. వైసీపీ కౌన్సిలర్లతో ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముగ్గురు కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకున్నారు. ఇక తాజాగా ఒకేసారి పది మందికి టీడీపీలో చేర్చుకుని మున్సిపాలిటీలో ఆధిపత్యం సాధించారు. దీంతో త్వరలో జరిగే వైస్ చైర్మన్ ఎన్నికలో టీడీపీ విజయం సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయంటున్నారు. చాలా కాలం నుంచి స్థానిక రాజకీయాలపై పెద్దగా ఫోకస్ చేయని యనమల ఇప్పుడు పట్టుబిగించడంతో వైసీపీ నేతలు షాక్ తిన్నారు. ఏదైనా యనమల రాజకీయ చతురతలో వాడి తగ్గలేదని నిరూపించారు.

# తెరపైకి 'ఫ్రెంచ్ చక్రవర్తి' ప్రస్థావన... ట్రంప్ నిజమైన నియంతా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న పలు నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమవుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... జన్మతః పౌరసత్వం రద్దు నుంచి మొదలు ట్రంప్ నిర్ణయాలు తీసుకుంటూ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు ఇప్పుడు వ్యాజ్యాలను ఎదుర్కొంటున్నాయి. ఈ సమయంలో ఆయన పెట్టిన ఓ పోస్ట్ వైరల్ గా మారింది. అవును... అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నిత్యం పదుల సంఖ్యలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్ పై సంతకాలు చేస్తున్నారు డొనాల్డ్ ట్రంప్. వీటిలో ప్రధానంగా బర్త్ రైట్ సిటిజన్ షిప్ తో పాటు యూఎస్ ఆర్మీలో పనిచేయకుండా నిషేధం విధించడం, ప్రభుత్వ నియామకాలపై బ్యాన్, క్యాపిటల్ హిల్ పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష పెట్టడం, డోజ్ కు కీలక బాధ్యతలు అప్పగించడం ఇందులో ప్రధానం. ఈ నేపథ్యంలో... ఆయన పలు వ్యాఖ్యలను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు నిర్ణయాలపై కోర్టులు స్టేలు విధించినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో... అమెరికా రాజ్యాంగానికి విరుద్ధంగా ఆయన నిర్ణయాలు తీసుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ సమయంలో సోషల్ మీడియా ట్రూత్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ ఓ పోస్ట్ పెట్టారు.

ఈ పోస్టులో ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ వ్యాఖ్యలను ప్రస్థావించారు. ఇందులో భాగంగా... "తన దేశాన్ని రక్షించేవాడు ఎటువంటి చర్యలు తీసుకున్నా.. అది చట్టాల్ని ఉల్లంఘించినట్లు కాదు" అనే వ్యాఖ్యలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో... నెపోలియన్ ను ప్రస్థావిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడంతో.. ఆయన తన చర్యలను సమర్థించుకున్నట్లు స్పష్టమవుతోంది.

వాస్తవానికి ఫ్రాన్స్ ను పరిపాలిస్తున్న సమయంలో.. తన నిరంకుశ పాలనను సమర్థిస్తూ నెపోలియన్ తరచూ ఈ వ్యాఖ్యలను చేసేవారంట. ఈ నేపథ్యంలోనే స్పందించిన కాలిఫోర్నియా సెనేటర్ ఆడమ్ షిఫ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... అమెరికా అధ్యక్షుడు నిజమైన నియంతలా మాట్లాడారు అని రాసుకొచ్చారు.

ఇలా ట్రంప్ తాను తీసుకుంటున్న నిర్ణయాలను సమర్థించుకోవడానికి అన్నట్లు చేస్తోన్న వ్యాఖ్యల నేపథ్యంలో నెపోలియన్ వ్యాఖ్యలను ఉటంకించడంతో.. ప్రెసిడెంట్ కు ఆ ఫ్రెంచ్ చక్రవర్తే ఆదర్శమా అనే చర్చకు డెమోక్రాట్లు తెరలేపారని అంటున్నారు.

# మూడేళ్ల తర్వాత అద్దంలా మారిన గుంటూరు రోడ్డు

**అప్పుడు గుంతలమయం.. ఇప్పుడు అద్దంలా మెరిసిపోతున్న వైనం**

**ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి పనులు పూర్తి**

**రూ. 3 కోట్లతో రోడ్డు నిర్మించిన కూటమి సర్కారు**

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంతలమయంగా మారిన గుంటూరు రోడ్డును కూటమి సర్కారు అద్దంలా తీర్చిదిద్దింది. మూడేళ్లుగా ఏటీ అగ్రహారం పరిసర వాసులు పడుతున్న కష్టాలకు చెక్ పెట్టింది. రూ. 3 కోట్లతో రోడ్డుకు మరమ్మతులు చేయించింది. మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చింది. అప్పట్లో ఈ రోడ్డుపై ఉన్న గుంతల్లో పడుతూలేస్తూ వెళ్లిన జనం ఇప్పుడు సాఫీగా సాగిపోతున్నారు. కూటమి సర్కారుకు కృతజ్ఞతలు చెబుతున్నారు. గుంటూరు నగరంలో ఏటీ అగ్రహారం ప్రధాన రహదారి ప్రస్తుతం అద్దంలా మారింది. హైదరాబాద్, ఒంగోలు జాతీయ రహదారి నుంచి గుంటూరులోని పలు కాలనీలకు వెళ్ళడానికి ఇదే ప్రధాన మార్గం. మరమ్మతులు, విస్తరణ పనులను అప్పట్లో ఓ కాంట్రక్టరుకు అప్పగించింది. అయితే, నిధులు మంజూరు చేయకపోవడంతో కాంట్రాక్టర్ నిర్మాణ పనులు ఆపేశారు. మరమ్మతు పనుల కోసం తవ్విన గుంతలను అలాగే వదిలేశారు. దీంతో వాహనదారుల కష్టాలు రెట్టింపయ్యాయి. సుమారు 1.6 కిలోమీటర్ల మేర ఉన్న ఈ రోడ్డు మీద గుంతల కారణంగా చాలా మంది ఆసుపత్రి పాలయ్యారు. ఈ విషయంపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు జనం ఆందోళనలు చేశారు. అయినప్పటికీ జగన్ సర్కారు ఈ విషయాన్ని పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక అగ్రహారం రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యమిచ్చింది. రూ.3 కోట్లతో రోడ్డును అద్దంలా మార్చేసింది. మధ్యలో డివైడర్‌నూ నిర్మించి నగరవాసుల కష్టాలకు ముగింపు పలికింది.

# టైప్-1, టైప్-2 డయాబెటిస్ కాదు.. మధుమేహం ఐదు రకాలు, వాటికి కారణాలివీ..



ప్రస్తుతం పెద్ద సంఖ్యలో ప్రజలు బాధపడుతున్న సమస్య మధుమేహం (షుగర్). ఇందులో రెండు రకాలు ఉంటాయని ఇప్పటివరకు అందరికి తెలుసు. ఒకటి వంశపారంపర్యం, జన్యుపరంగా వచ్చే టైప్-1 డయాబెటిస్ కాగా.. రెండోది మన జీవన శైలి, బహిర్గత కారణాలతో వచ్చే టైప్-2 డయాబెటిస్. కానీ మధుమేహం వచ్చేందుకు గల కారణాలు, ఇతర అంశాలను విశ్లేషించిన స్కాండినేవియా శాస్త్రవేత్తలు.. మధుమేహంలో ఐదు రకాలను ప్రతిపాదించారు. దానివల్ల మధుమేహం నిర్ధారణ నుంచి.. చికిత్స వరకు చాలా సులువుగా ఉంటుందని వారు చెబుతున్నారు. మరి ప్రస్తుతం మధుమేహంలో ఉన్న రకాలు.. కొత్తగా శాస్త్రవేత్తలు చెబుతున్న రకాలు, కారణాలు ఇతర అంశాలను పరిశీలిద్దాం..

రక్తంలో గ్లూకోజ్ (చక్కెర) స్థాయిలు పరిమితికి మించి ఎక్కువగా ఉండడాన్నే మధుమేహంగా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం దీనిని రెండు రకాలుగా వర్గీకరించారు. ఒకటి టైప్-1, రెండోది టైప్-2 డయాబెటిస్.

**టైప్-1 డయాబెటిస్:** రక్తంలో గ్లూకోజ్ నియంత్రణకు తోడ్పడే ఇన్సూలిన్ అసలు ఉత్పత్తి కాకపోవడం టైప్-1 డయాబెటిస్ గా చెప్పవచ్చు. శరీరంలో ఇన్సూలిన్ ను ఉత్పత్తి చేసేది పాంక్రియాస్ గ్రంథి. అయితే శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటుగా పాంక్రియాస్ గ్రంథిలోని కణాలపై దాడి చేయడం వల్ల ఇన్సూలిన్ ఉత్పత్తి నిలిచిపోతుంది. ఈ సమస్యకు జన్యు పరమైన కారణాలు ఎక్కువగా ఉంటాయి. టైప్-1 డయాబెటిస్ చాలా వరకు చిన్న వయసులోనే మొదలవుతుంది.

**టైప్-2 డయాబెటిస్:** ఈ తరహా మధుమేహంలో శరీరంలో ఇన్సూలిన్ ఉత్పత్తి తగ్గిపోవడమే కాకుండా.. అసలు ఇన్సూలిన్ ను శరీరం వినియోగించుకోలేక పోతుంది. అంటే ఇన్సూలిన్ ఉత్పత్తి అవుతున్నా కూడా.. శరీరంలోని కణాలు దానికి స్పందించని స్థాయిలో నిరోధకత సమస్య తలెత్తుతుంది. మారుతున్న మన జీవన శైలి, ఊబకాయం, పలు రకాల వ్యాధుల వంటివి టైప్-2 డయాబెటిస్ కు కారణమవుతాయి. సాధారణంగా ఇది మధ్య వయసులో అంటే 40 - 45 ఏళ్ల వయసులో మొదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

కొత్త ప్రతిపాదనలు ఏమిటి?

స్కాండినేవియన్ శాస్త్రవేత్తలు మధుమేహం అంశంపై స్వీడన్, ఫిన్లాండ్ దేశాల్లో విస్తృతంగా పరిశోధన చేశారు. వారు గుర్తించిన, ప్రతిపాదిస్తున్న అంశాలతో 'ది లాన్సెట్ డయాబెటిస్ అండ్ ఎండోక్రినాలాజిల్' జర్నల్ లో వ్యాసం కూడా ప్రచురితమైంది. దాని ప్రకారం.. శాస్త్రవేత్తలు ఐదు రకాల మధుమేహాన్ని ప్రతిపాదించారు. అందులో ఒకటి టైప్-1 తరహా మధుమేహం కాగా.. మిగతా నాలుగు టైప్-2 మధుమేహంలో ఉప వర్గాలుగా చెప్పవచ్చు. వీటిని క్లస్టర్లుగా పేర్కొన్నారు.

**మధుమేహంలోని ఐదు రకాలు ఇవే..**

క్లస్టర్-1: దీనిని 'సీవర్ ఆటో ఇమ్యూన్ డయాబెటిస్ (రోగ నిరోధకత వ్యవస్థ పొరపాటు కారణంగా వచ్చే తీవ్రమైన డయాబెటిస్)గా పేర్కొన్నారు. పాంక్రియాస్ వ్యాధి నిరోధక వ్యవస్థ దాడి చేయడం కారణంగా.. శరీరంలో ఇన్సూలిన్ ఉత్పత్తి కాదు. ఊబకాయం వంటి సమస్యలేమీ లేకున్నా చిన్న వయసులోనే వచ్చే మధుమేహం ఇది. దీనికి జన్యుపరమైన అంశాలు కారణమవుతాయి.

**క్లస్టర్-2:** ఇది 'సీవర్ ఇన్సూలిన్ డిఫిసియెంట్ డయాబెటిస్ (ఇన్సూలిన్ ఉత్పత్తి అతి తక్కువగా ఉండే తీవ్రమైన డయాబెటిస్)'. ఈ తరహా మధుమేహంలోనూ ఇన్సూలిన్ ఉత్పత్తి అతి తక్కువగా ఉంటుంది. ఊబకాయం వంటివి లేకున్నా.. చిన్న వయసులోనే ఈ సమస్య తలెత్తుతుంది. అయితే ఇందులో వ్యాధి నిరోధక వ్యవస్థ పాంక్రియాస్ గ్రంథిపై దాడి చేయడం వంటివేమీ ఉండవు. కానీ పాంక్రియాస్ గ్రంథి కణాల్లోనే స్వతహాగా లోపాలు ఉండి.. అవి తగినంతగా ఇన్సూలిన్ ను ఉత్పత్తి చేయలేకపోతాయి. దీనికి జన్యు పరమైన అంశాలు కారణమయ్యే అవకాశముంది.

**క్లస్టర్-3:** దీనిని 'సీవర్ ఇన్సూలిన్ రెసిస్టెంట్ డయాబెటిస్ (ఇన్సూలిన్ కు నిరోధకత కారణంగా వచ్చే తీవ్రమైన డయాబెటిస్)'గా చెప్పవచ్చు. అధిక బరువు, ఊబకాయం ఉన్నవారికి వచ్చే మధుమేహం ఇది. వారిలో ఇన్సూలిన్ తగిన మోతాదులో తయారవుతున్నా.. శరీర కణాలు దానిని వినియోగించుకోవు. ఇది మన జీవనశైలి మార్పులు, ఊబకాయం, కొన్ని రకాల వ్యాధుల వల్ల వస్తుంది.

**క్లస్టర్-4:** ఇది 'మైల్డ్ ఒబేసిటీ రిలేటెడ్ డయాబెటిస్ (ఊబకాయం కారణంగా వచ్చే డయాబెటిస్)'. ఊబకాయం, అధిక బరువు కారణంగా వచ్చే స్వల్ప స్థాయి మధుమేహం ఇది. క్లస్టర్-3 డయాబెటిస్ తరహాలో ఇది తీవ్రంగా కాకుండా స్వల్ప స్థాయిలో ఉంటుంది. బరువు తగ్గిపోవడం, తగిన చికిత్స చేయించుకుంటూ ఔషధాలు వినియోగించడం వల్ల దీనిని పూర్తిగా నియంత్రణలో ఉంచుకోవడానికి అవకాశం ఉంటుంది.

**క్లస్టర్-5:** దీనిని 'మైల్డ్ ఏజ్ రిలేటెడ్ డయాబెటిస్ (వయసు పెరగడం కారణంగా వచ్చే మధుమేహం)'గా పేర్కొన్నారు. ఇది దాదాపుగా క్లస్టర్-4 డయాబెటిస్ తరహాలోనే స్వల్ప స్థాయిలో ఉంటుంది. అయితే దీనిలో ఊబకాయం లేకున్నా కూడా.. వృద్ధాప్యం దరి చేరడం కారణంగా మధుమేహం వస్తుంది. సాధారణంగా 45-50 ఏళ్లు వయసు దాటాక ఈ సమస్య తలెత్తుతుంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ మందులు వాడితే నియంత్రణలో ఉంచుకోవడం సులభమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**అన్నింటికీ ఒకే తరహా చికిత్స అయితే ఎలా?**

శాస్త్రవేత్తలు చెప్పిన అంశాల ప్రకారం.. మొదటి, రెండో కస్టర్ల మధుమేహం రకాల్లో ఎంతో తేడా ఉంది. కానీ ప్రస్తుతం ఈ రెండూ కూడా తీవ్రస్థాయి టైప్-1 డయాబెటిస్ కిందే పరిగణిస్తున్నారు. అందువల్ల ఒకే రకమైన చికిత్స అందించే పరిస్థితులు ఉంటున్నాయి. దీనివల్ల బాధితులకు ఉపశమనం అందదు.

కస్టర్-3 మధుమేహంతో బాధపడేవారిలో కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని గుర్తించారు. క్లస్టర్-2 తరహా మధుమేహం కారణంగా రెటినోపతి (కంటిచూపు దెబ్బతినడం) సమస్య వస్తుందని తేల్చారు.

ఇక కస్టర్-4, క్లస్టర్-5 రకాల మధుమేహాన్ని నియంత్రించుకోవడానికి సులభమైన మార్గాలు ఉన్నాయి. కానీ వాటిని కూడా పూర్తిగా తీవ్ర స్థాయి మధుమేహం కిందే పరిగణించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

కొత్తగా వర్గీకరించిన ప్రకారమైతే.. ఏ క్లస్టర్ కు సంబంధించిన సమస్యకు దానికి తగిన చికిత్సా విధానం, ఔషధాలు వినియోగించడానికి ఆస్కారం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

**తగిన చికిత్స అందించేందుకు వీలవుతుంది..**

మధుమేహాన్ని ఇలా ఐదు రకాలుగా వర్గీకరించడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని, ప్రత్యేకమైన కారణాన్ని గుర్తించి దానికి తగినట్టుగా చికిత్స అందించవచ్చని ఓహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ కేథలీన్ వైన్ చెప్పారు. అయితే ప్రస్తుతమున్న డయాగ్నసిస్ (వ్యాధి నిర్ధారణ) విధానం అలాగే ఉంటుందని... అందులో ఉప వర్గాలకు అనుగుణంగా డయాగ్నైజ్ చేస్తారని తెలిపారు. ఈ సరికొత్త విధానంపై అంతర్జాతీయ శాస్త్రవేత్తలు దృష్టి పెట్టారని.. మరింతగా పరిశోధన చేసి దీనిని అమలు చేసే అవకాశముందని వెల్లడించారు.

# ఏ వయసు వారు... రోజుకు ఎంత షుగర్ తీసుకోవచ్చు!

అన్ని పోషక పదార్థాల తరహాలోనే చక్కెర కూడా మనకు శక్తిని ఇచ్చేదే...

కానీ మనకు చక్కెర తీసుకోవాల్సిన అవసరం తక్కువే...

వయసును బట్టి ఎంత చక్కెర తీసుకోవాలనే దానిపై నిపుణులు చేస్తున్న సూచనలు ఇవిగో...



స్వీట్లను చూసినా, తీపి పదార్థాలు ఏవి మన ముందున్నా నోరూరడం ఖాయం. చిన్నా పెద్దా అని తేడా లేకుండా అందరికీ తీపి అంటే ఇష్టమే. మనం టీలో కలిపి తాగే చక్కెర దగ్గరి నుంచి స్వీట్లు, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్, కొన్ని రకాల ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ లలో చక్కెర ఉంటుంది. అయితే ఎవరైనా సరే రోజులో చక్కెర తీసుకోవడానికి ఓ పరిమితి ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. పరిమితికి మించి చక్కెర తీసుకుంటూ పోతే... శరీరంలో ఎన్నో సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. మధుమేహం, హైబీపీ, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం వంటివి తలెత్తి చివరికి గుండె జబ్బులకూ దారితీస్తాయని స్పష్టం చేస్తున్నారు.

**ఏ వయసు వారు రోజుకు ఎంత చక్కెర తీసుకోవచ్చు**

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదిక ప్రకారం... వేర్వేరు వయసుల వారు వేర్వేరు స్థాయిల్లో చక్కెరను తీసుకోవచ్చు. అది కూడా టీ, కూల్ డ్రింక్, ఐస్ క్రీమ్, చాక్లెట్లు... ఇలా అన్ని రూపాల్లో కలిపి లెక్కించాలన్న మాట. మరి ఎవరెవరు రోజుకు ఎంతెంత చక్కెర తీసుకోవచ్చంటే...

18 ఏళ్లు పైబడిన వారు: 50 గ్రాములు

11 నుంచి 18 ఏళ్ల మధ్య వయసు వారు: 25 గ్రాములు

7 నుంచి 10 ఏళ్ల మధ్య పిల్లలు: 25 గ్రాములు

4 నుంచి 6 ఏళ్ల మధ్య పిల్లలు: 15 గ్రాములు

1 నుంచి మూడేళ్ల మధ్య చిన్నారులు: 12.5 గ్రాములు

ఈ చక్కెర పరిమితులన్నీ పూర్తి ఆరోగ్యంతో ఉన్న సాధారణ వ్యక్తులకు మాత్రమే. ఏవైనా అనారోగ్యాలు ఉన్నవారు, మధుమేహం, గుండె జబ్బులు వంటివాటితో బాధపడుతున్నవారు చక్కెర పదార్థాలను బాగా తగ్గించడమో, లేదా అసలు తీసుకోకపోవడమో చేయాల్సి ఉంటుంది.

ఒక్కసారిగా, అతిగా తీసుకుంటే ప్రమాదకరం...

పరిమితి లోపు చక్కెర తీసుకున్నా కూడా ఒక్కసారిగా తినడం మంచిది కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే చక్కెర చాలా వేగంగా జీర్ణమై... రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు చాలా వేగంగా పెరుగుతాయని స్పష్టం చేస్తున్నారు. దీనితో శరీరంలో వేగంగా ఇన్సులిన్ ఉత్పత్తి అయి... గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇలా వేగంగా చక్కెర స్థాయిలు తగ్గిపోతాయని వివరిస్తున్నారు. ఇలా ఒక్కసారిగా హెచ్చుతగ్గులు ఏర్పడటం శరీరంలోని అవయవాలపై ప్రభావం చూపిస్తుందని, తరచూ ఇలా జరిగితే సమస్యలు మొదలవుతాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**పండ్లలో ఉండే షుగర్ తో కొంత మేలు**

మామూలుగా పండ్లలోనూ షుగర్ ఉంటుంది. మనం వాడే సాధారణ చక్కెరలతో పోలిస్తే... పండ్లలోని చక్కెరలతో శరీరానికి ప్రమాదం తక్కువని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**ఈ అంశాలను గుర్తుంచుకోండి...**

మనం తినే ఆహారంలో చాలా వాటిలో ఏదో ఓ రూపంలో చక్కెర పదార్థాలు ఉంటాయని, ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం వంటి సమస్యలతో బాధపడుతున్నవారు... ఈ పరిమితి కన్నా తక్కువ చక్కెర తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఏదేమైనా వైద్యులను సంప్రదించి, వారి సూచనల మేరకు చక్కెర పదార్థాలను వినియోగించడం మంచిదని పేర్కొంటున్నారు.

# మంగళగిరిలో 5 కిలోల బంగారు నగలు చోరీ.. సిబ్బంది పనేనని పోలీసుల అనుమానం

డెలివరీ ఇచ్చేందుకు తీసుకెళుతుండగా దొంగతనం జరిగిందని ఫిర్యాదు

గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని చెబుతున్న డెలివరీ బాయ్

సీసీటీవీ కెమెరాల్లో అనుమానాస్పద కదలికలు లేవంటున్న పోలీసులు



ఏపీలో శనివారం రాత్రి భారీ దొంగతనం జరిగింది. ఏకంగా 5 కిలోల బంగారు ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లారు. నగలను డెలివరీ ఇచ్చేందుకు తీసుకెళుతుండగా ఈ చోరీ జరిగింది. జ్యువెలరీ షాపు సిబ్బందిని బెదిరించి నగల సంచీని ఎత్తుకెళ్లారని యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే, దొంగతనం జరిగిందని చెబుతున్న ప్రదేశంలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు.. అక్కడ దొంగతనం జరిగిన ఆనవాళ్లు కనిపించడం లేదంటున్నారు. జ్యువెలరీ షాప్ డెలివరీ బాయ్ పై అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. మంగళగిరిలో శనివారం రాత్రి జరిగిందీ ఘరానా దొంగతనం. జ్యువెలరీ షాపు యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి విజయవాడలోని షాపు నుంచి 5 కేజీల బంగారు ఆభరణాల బ్యాగ్ ను తీసుకుని డెలివరీ బాయ్ దివి నాగరాజు మంగళగిరిలోని తన ఇంటికి స్కూటీపై బయలుదేరాడు. ఈ నగలను ఆదివారం కోదాడలో డెలివరీ ఇవ్వాల్సి ఉంది. అయితే, ఆత్మకూరు అండర్ పాస్ వద్ద ముసుగు ధరించిన ఇద్దరు వ్యక్తులు తనను అడ్డగించి నగల బ్యాగ్ ఎత్తుకెళ్లారని యజమానికి సమాచారం అందించాడు. దీంతో యజమాని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు అండర్ పాస్ వద్ద విచారించారు. చుట్టుపక్కల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించారు. దొంగతనం జరిగిన ఆనవాళ్లు కానీ, అనుమానాస్పద కదలికలు కానీ కనిపించకపోవడంతో డెలివరీ బాయ్ దివి నాగరాజును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అదే షాపులో పనిచేస్తున్న నాగరాజు బంధువు దివి రామును కూడా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# నిద్రకు ముందు వాము, సోంపు టీ.. శరీరంలో వచ్చే మార్పేమిటో తెలుసా?

మన శరీరానికి ఎంతో మేలు చేసే పదార్థాల్లో వాము, సోంపు రెండింటికీ స్థానం

జీర్ణ వ్యవస్థ నుంచి ఇమ్యూనిటీ దాకా ఎన్నో ప్రయోజనాలు

అలాంటివి రెండింటినీ కలిపి తీసుకుంటే వచ్చే లాభాలపై నిపుణుల సూచనలు



మన శరీరానికి వాము, సోంపు రెండూ కూడా ఎంతో మేలు చేస్తాయి. ఆహారం సరిగా జీర్ణం అవడం నుంచి ఇమ్యూనిటీ దాకా ఎన్నో ప్రయోజనాలు కలిగిస్తాయి. అలాంటిది రెండింటినీ కలిపి తీసుకుంటే... అది కూడా రాత్రి నిద్రకు ముందు టీ చేసుకుని తాగితే మరింత ప్రయోజనం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ దీనిని అలవాటు చేసుకుంటే జరిగే మేలు ఏమిటో వివరిస్తున్నారు.

**నిద్రకు ముందు తీసుకునేవే కీలకం**

రోజూ రాత్రి నిద్రపోవడానికి ముందు చేసే డిన్నర్, తాగే డ్రింక్స్ మీ ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే... రాత్రి భోజనం, డ్రింక్ తర్వాత శరీరానికి పూర్తి విశ్రాంతిని ఇస్తారు, సుమారు ఏడెనిమిది గంటల పాటు మరేమీ తీసుకోరు. ఆ సమయంలో శరీరం దెబ్బతిన్న కణాలు, ఇతర భాగాల రిపేరింగ్ పనులు చేసుకుంటుందని వివరిస్తున్నారు. అలాంటి సమయంలో శరీరానికి మేలు చేసే, జీవక్రియలను ఉత్తేజపరిచే డ్రింక్ తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. అందుకోసం వాము, సోంపులతో చేసిన టీ అద్భుతంగా పనిచేస్తుందని స్పష్టం చేస్తున్నారు.

**ఉబ్బరం, గ్యాస్ సమస్యకు చెక్...**

వాము, సోంపు రెండూ కూడా జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిలోని కొన్ని పదార్థాలు జీర్ణ రసాల విడుదలను ఉత్తేజితం చేసి.. ఆహారం బాగా జీర్ణమయ్యేలా చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యకు చెక్ పడుతుందని వివరిస్తున్నారు. రాత్రి నిద్రకు ముందు ఈ రెండింటితో చేసిన టీ తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ ఇబ్బందులు తగ్గుతాయని, మంచి నిద్రకు తోడ్పడుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం...**

వాములో మనలో ఒత్తిడి, యాంగ్జైటీని తగ్గించే లక్షణాలు ఉన్నాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇక సోంపుకు స్వల్పంగా మత్తు కలిగించే లక్షణం ఉంటుందని వివరిస్తున్నారు. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల మనలో నాడీ వ్యవస్థకు విశ్రాంతి భావన వస్తుందని... ఒత్తిడి తగ్గి మంచి నిద్రకు తోడ్పడుతుందని పేర్కొంటున్నారు.

**శరీరాన్ని పరిశుభ్రం చేయడం...**

వాము, సోంపు రెండింటిలో కూడా మన శరీరంలో నుంచి విష పదార్థాలు, వ్యర్థాలను బయటికి పంపించే లక్షణాలు ఉన్నాయని నిపుణులు వివరిస్తున్నారు. ఇవి కిడ్నీల పనితీరును కూడా మెరుగుపరుస్తాయని చెబుతున్నారు. ముఖ్యంగా మన శరీరం రోజూ రాత్రి విశ్రాంతి సమయంలో విష పదార్థాలు, వ్యర్థాలను క్లీన్ చేస్తుందని... అదే సమయంలో వాము, సోంపు టీ తీసుకోవడం ద్వారా ఈ ప్రక్రియ మరింత సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొంటున్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఆడే మ్యాచ్ లపై ఐసీసీ కీలక నిర్ణయం

**ఫిబ్రవరి 19 నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ**

**భారత్ ఆడే మ్యాచ్ లకు అదనంగా టికెట్లు జారీ**

**ఫైనల్ మ్యాచ్ కు ఇంకా టికెట్లు విడుదల చేయలేదన్న ఐసీసీ**




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కి మరో మూడ్రోజుల్లో తెరలేవనుంది. ఫిబ్రవరి 19 నుంచి పాకిస్థాన్, దుబాయ్ వేదికలుగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఇది వన్డే ఫార్మాట్ లో జరిగే టోర్నీ. కాగా, ఈ మెగా ఈవెంట్ లో భారత్ ఆడే మ్యాచ్ ల విషయంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. భారత జట్టు ఈ టోర్నీలో ఆడే మ్యాచ్ లకు అదనపు టికెట్లు విడుదల చేయాలని నిర్ణయించింది. హైబ్రిడ్ మోడ్ లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు గ్రూప్-ఏలో ఉంది. భారత్ ఈ నెల 20న బంగ్లాదేశ్ తో, ఫిబ్రవరి 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో, మార్చి 2న న్యూజిలాండ్ జట్టుతో లీగ్ దశ మ్యాచ్ లు ఆడనుంది. ఈ మ్యాచ్ లకు ఇప్పటికే టికెట్లనువిడుదల చేసిన ఐసీసీ... తాజాగా అదనపు టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. టీమిండియా ఫ్యాన్స్ కు ఇది నిజంగా శుభవార్తే.

కాగా, ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ అన్ని మ్యాచ్ లు దుబాయ్ లో ఆడనుంది. ఒకవేళ భారత్ ఫైనల్ చేరితే... ఫైనల్ మ్యాచ్ పాకిస్థాన్లో కాకుండా దుబాయ్ లోనే జరుగుతంది. ఈ టైటిల్ మ్యాచ్ టికెట్లపైనా ఐసీసీ స్పందించింది.

సెమీఫైనల్ మ్యాచ్ లకు పరిమితంగా టికెట్లు అందుబాటులో ఉన్నాయని, ఫైనల్ మ్యాచ్ కు ఇంకా టికెట్లు విడుదల చేయలేదని చెప్పింది. ఫైనల్ మ్యాచ్ జరిగేది లాహోర్ లోనా, దుబాయ్ లోనా అనేది టీమిండియాపైనే ఆధారపడి ఉంటుందని వెల్లడించింది. సెమీస్ లో టీమిండియా ఓడిపోతే... ఫైనల్ మ్యాచ్ లాహోర్ లో జరుగుతుందని... సెమీస్ లో టీమిండియా గెలిస్తే... ఫైనల్ మ్యాచ్ కు దుబాయ్ వేదికగా నిలుస్తుందని వివరించింది. అందుకే, సెమీఫైనల్ మ్యాచ్ జరిగాకే ఫైనల్ మ్యాచ్ టికెట్లపై ఓ స్పష్టత వస్తుందని ఐసీసీ పేర్కొంది.

# జట్టు నుంచి తప్పించారనే బాధ.. రంజీ ట్రోఫీ నుంచి తప్పుకున్న జైస్వాల్

**హైదరాబాద్ పెన్ పవర్:** రంజీ ట్రోఫీ సెమీఫైనల్ రేసు నుంచి భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ తప్పుకున్నాడు. సోమవారం నుంచి విదర్భ, ముంబై జట్ల మధ్య నాగ్‌పూర్ వేదికగా సెమీఫైనల్ ప్రారంభం కానుండగా.. జైస్వాల్ చివరి నిమిషంలో వైదొలిగాడు. చీలమండ గాయం కారణంగా అతను వైదొలగాడని వార్తలు వస్తున్నప్పటికీ, ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు నుంచి తప్పించడమే అసలు కారణమని నివేదికలు చెప్తున్నాయి. మొన్నటివరకూ జైస్వాల్ భారత ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో సభ్యుడు. రోహిత్ శర్మ, శుభ్‌మాన్ గిల్ కాకుండా మూడో ఓపెనర్‌గా జైస్వాల్‌ను జట్టులోకి తీసుకున్నారు. అయితే, ఇంగ్లండ్‌తో జరిగిన టీ20, వన్డే సిరీస్‌లలో వరుణ్ చక్రవర్తి అద్భుత ప్రదర్శన కనపరచడంతో చివరి నిమిషంలో అతన్ని జట్టులోకి చేర్చారు. దాంతో, తుది జట్టులో స్థానం కోల్పోయిన భారత ఓపెనర్ నాన్-ట్రావెలింగ్ రిజర్వ్‌లో చోటు దక్కించుకున్నారు.

**రహానే, సూరీడు, దూబే..**

జైస్వాల్ లేనప్పటికీ, ముంబై జట్టుకొచ్చిన నష్టం ఏమీ లేదు. కెప్టెన్ అజింక్య రహానే, సూర్యకుమార్ యాదవ్, శివం దుబే, శార్దూల్ ఠాకూర్ రూపంలో అంతర్జాతీయ స్టార్లకు కొదవలేదు. ఒకవేళ జట్టులో స్టార్లు ఉన్నా.. వారు రాణిస్తుంది లేదు. ముంబై లోయర్ ఆర్డర్ బ్యాటర్లే నిలకడగా ఆడుతున్నారు. కావున జైస్వాల్ స్థానంలో మరొకరిని ప్రకటించే అవకాశం లేదు.

డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై, క్వార్టర్ ఫైనల్లో హర్యానాను ఓడించి సెమీఫైనల్ చేరుకుంది.

**రంజీ ట్రోఫీ సెమీఫైనల్‌కు ముంబై జట్టు:**




అజింక్య రహానే (కెప్టెన్), ఆయుష్ మ్హాత్రే, అంగ్క్రిష్ రఘువంశీ, అమోఘ్ భత్కల్, సూర్యకుమార్ యాదవ్, సిద్ధేష్ లాడ్, శివమ్ దూబే, ఆకాష్ ఆనంద్ (వికెట్ కీపర్), హార్దిక్ తమోర్ (వికెట్ కీపర్), సూర్యాంశ్ షెడ్జే, శార్దూల్ ఠాకూర్, షమ్స్ ములానీ, తనుష్ కొటియన్, మోహిత్ అవాస్థి, సిల్వస్టర్ డిసౌజా, రాయ్‌స్టన్ డియాస్, అథర్వ అంకోలేకర్, హర్ష్ తన్నా.

# అంబానీ ఫ్యామిలీనా మజాకా..! ముంబై జట్టులోకి ముజీబ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ముకేష్ అంబానీ కోట్లు సంపాదించారన్నది మాత్రమే మనం మాట్లాడుకుంటాం. మరి ఆ స్థాయికి చేరుకున్నారంటే.. దాని వెనుక ఎందరి శ్రమ దాగుంది..? అయన పడ్డ కష్టాలేంటి..? ఉపాయాలేంటి..? అన్నది ఆలోచించం. ఈ ఒక్క ఉదాహరణను చూస్తే.. వారి కుటుంబసభ్యుల ఆలోచనలు ఎలా ఉన్నాయో అద్దం పడుతోంది.

రూ. 4.8 కోట్ల విలువైన ఒక ఆటగాడు జట్టుకు దూరమైతే.. అతని స్థానాన్ని రూ. 2 కోట్ల ధరతో భర్తీ చేసింది. అందునా, దూరమైనా ఆటగాడితో పోలిస్తే.. ఇప్పుడు జట్టులో చేరిన ఆటగాడు మరింత ప్రమాదకారి.గాయం కారణంగా ఐపీఎల్(2025) నుంచి వైదొలిగిన అల్లా గజన్‌ఫర్ స్థానంలో ముంబై యాజమాన్యం.. ఆఫ్ఘన్ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహమాన్‌ను జట్టులోకి తీసుకుంది. ఈ విషయాన్ని ఐపీఎల్ అధికారిక వర్గాలు ధృవీకరించాయి.

అల్లా గజన్‌ఫర్ దూరమవ్వడం ముంబై జట్టుకు భారీ దెబ్బే. 'పిట్ట కొంచెం కూత ఘనం' అన్నట్లు 18 ఏళ్ల వయస్సుకే ఈ మిస్టరీ స్పిన్నర్ అగ్రశ్రేణి బ్యాటర్లకు చెమటలు పుట్టించాడు. ఆ నైపుణ్యాన్ని గుర్తించే ముంబై యాజమాన్యం.. అతన్ని వేలంలో రూ. 4.8 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కానీ వెన్ను పూసలో పగుళ్ల కారణంగా అతను టోర్నమెంట్ నుంచి వైదొలిగాడు. దూరమైన అల్లా గజన్‌ఫర్, అతని స్థానాన్ని భర్తీ చేసిన ముజీబ్ ఇద్దరూ.. ఆఫ్ఘన్ స్పిన్నర్లే.చిన్న వయసులోనే ఆఫ్ఘనిస్తాన్ తరపున అరంగేట్రం చేసిన ముజీబ్.. ప్రపంచవ్యాప్తంగా టోర్నీల్లో ఆడి ఎంతో అనుభవం గడించాడు. అంతర్జాతీయ లీగ్‌ల్లో 300 కంటే ఎక్కువ టీ20లు ఆడాడు. 6.5 ఎకానమీ రేటుతో దాదాపు 330 వికెట్లు పడగొట్టాడు. ఇక ఐపీఎల్ విషయానికొస్తే..19 మ్యాచ్‌ల్లో 19 వికెట్లు పడగొట్టాడు.


**బౌలింగ్ లైనప్ దుర్భేద్యం**

ముజీబ్ రాకతో ముంబై బౌలింగ్ లైనప్ మరింత పటిష్టంగా తయారైంది. ట్రెంట్ బోల్ట్, బుమ్రా, ముజీబ్ ముగ్గురూ ముగ్గురే. వీరిని ఎదుర్కొని పవర్ ప్లేలో పరుగులు రాబట్టడం ప్రత్యర్థి జట్లకు సవాలే. మిడిల్ ఆర్డర్ లో హార్దిక్, శ్రేయాస్ గోపాల్, నమన్ ధీర్, అన్షుల్ కాంబోజ్ ఉండనే ఉన్నారు. చివరలో నాలుగు ఓవర్లు మళ్లీ బోల్ట్, బుమ్రా కట్టడి చేస్తారు.

**అనుపమ పరమేశ్వరన్ వార్డ్‌రోబ్ మనకు తీవ్రమైన స్టైల్ గోల్స్ ఇస్తోంది**



# విశ్వక్సేన్.. ఏడాదిలో ఎంత డౌన్‌ఫాల్



ఏ బ్యాగ్రౌండ్ లేకుండా టాలీవుడ్లోకి అడుగు పెట్టి.. కేవలం తన ప్రతిభతో తక్కువ టైంలో స్టార్ ఇమేజ్ సంపాదించిన నటుడు విశ్వక్సేన్. అతను చేసిన సినిమాలకు తోడు ఇప్పటి యువతకు ప్రతిబింబంలా కనిపించే అగ్రెసివ్ యాటిట్యూడ్ అతడి ఫాలోయింగ్ పెరగడానికి కారణమైంది. తన సినిమాలను విశ్వక్ ప్రమోట్ చేసే తీరు ఇండస్ట్రీలో మిగతా యంగ్ హీరోలకు ఒక పాఠం అనే చెప్పాలి. ఐతే ప్రమోషన్లు సినిమా ఓపెనింగ్‌కు ఉపయోగపడతాయి కానీ.. అంతిమంగా ఫలితాన్ని నిర్దేశించేది కంటెంటే.కానీ ఈ విషయంలోనే విశ్వక్ తడబడుతున్నాడు. చకచకా సినిమాలైతే చేసేస్తున్నాడు కానీ.. వాటిలో కంటెంట్ గురించి పెద్దగా పట్టించుకుంటున్న సంకేతాలు కనిపించడం లేదు. విశ్వక్ లేటెస్ట్ రిలీజ్ 'లైలా' తన కెరీర్లోనే అత్యంత పేలవమైన చిత్రంగా పేరు తెచ్చుకుంది. తన జడ్జిమెంట్‌ను ప్రశ్నార్థకం చేసిందీ చిత్రం. తన కెరీర్లో ఫెయిల్యూర్లు ఉన్నాయి కానీ.. ఇంతగా విశ్వక్ సినిమా మీద ఎప్పుడూ విమర్శలు వచ్చింది లేదు.

విశ్వక్ నెమ్మదిగా ప్రేక్షకుల నమ్మకాన్ని కోల్పోతున్నాడనడానికి.. తన సినిమాలకు వస్తున్న ఓపెనింగ్సే రుజువు. ఏడాది వ్యవధిలో తన సినిమాల ఓపెనింగ్ కలెక్షన్లను పరిశీలిస్తే ఆ విషయం అర్థమవుతుంది. గత ఏడాది మార్చిలో రిలీజైన విశ్వక్ మూవీ 'గామి' పట్ల ప్రేక్షకుల్లో అమితాసక్తి వ్యక్తమైంది. దానికి వరల్డ్ వైడ్ తొలి రోజు రూ.8 కోట్లకు పైగా వసూళ్లు రావడం విశేషం. ఐతే విశ్వక్ కెరీర్లో అదొక స్పెషల్ మూవీ. దాని కంటెంట్, విజువల్స్ అన్నీ కూడా వేరే లెవెల్లో కనిపించాయి. దాంతో పోలిస్తే తర్వాతి చిత్రం 'దాస్ కా దమ్కీ' డే-1 కలెక్షన్లు తగ్గాయి. ఐతే రూ.4.5 కోట్లతో అది కూడా బాగానే పెర్ఫామ్ చేసింది. విశ్వక్ మార్కెట్ స్థాయికి అది కూడా మంచి కలెక్షనే. కానీ ఏడాది చివర్లో వచ్చిన 'మెకానిక్ రాకీ'కి వసూళ్లు బాగా పడిపోయాయి. తొలి రోజు కోటిన్నర కలెక్షనే రాబట్టింది 'మెకానిక్ రాకీ'. దానికి యావరేజ్ టాక్ వచ్చింది. ఇక వర్తమానంలోకి వస్తే 'లైలా' కేవలం 1.25 కోట్ల డే-1 వసూళ్లకు పరిమితం అయింది. ఏడాది కిందట విశ్వక్ చిత్రం ఒకటి రూ.8 కోట్లు కొల్లగొడితే.. ఇప్పుడు అందులో ఐదో వంతు వసూళ్లే వచ్చాయి. దీన్ని బట్టే అతడి డౌన్ ఫాల్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**షాలినీ పాండే తన సరికొత్త వేషధారణతో అభిమానులను ఆకట్టుకుంది**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com